జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## 'మహానాడు' అధినేత బీఎస్ఆర్‌కు సీఎం అభినందనలు




**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన పీ4లో దాతలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు ఇచ్చిన విషయం విదితమే. మహానాడు మీడియా అధినేత, బోడేపూడి మ్యాన్యులర్ కిచెన్ అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్) ఈ మేరకు స్పందించి, పీ4లో భాగస్వామ్యులు అయ్యారు. ఈ సందర్భంగా తాడికొండలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సోమవారం ముఖ్యమంత్రి బీఎస్ఆర్‌తో పాటు పీ4 కార్యక్రమంలో భాగస్వాములైన పలువురు పారిశ్రామిక వేత్తలను అభినందించారు.

# ఏబీతో నష్టం ఎవరికి?

- ఏబీ వెంకటేశ్వరరావు రాజకీయ అరంగేట్రం
- రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటన
- దళితుల అడ్డా వేదికగా ఏబీ సాహసం
- పార్టీ పెడతారా? ఎందులోనయినా చేరతారా?
- లేక జెపి, జెడిలా సొంత దారిలో నడుస్తారా?
- జగన్‌పై యుద్ధానికి సమర శంఖం
- జగన్‌ను ఎదిరించిన వీరుడు, ఎ బాధితుడిగా ఏబీకి ఇమేజ్
- ఏబీకి కూటమి అన్యాయంపై కమ్మ వర్గం గుర్రు
- జగన్‌పై ఇప్పటికే కూటమి యుద్ధం
- మరి కొత్తగా ఏబీ సాధించేదేమిటి?
- ఆయన వల్ల ఏ పార్టీకి నష్టం?
- ఇప్పటికే జగన్‌ను శిక్షించిన జనం
- ఇంకా జగన్ పాటపాడితే ఫలితం ఏమిటి?
- టీడీపీ చేస్తున్న తప్పే ఏబీ చేస్తున్నారా?
- ఏబీ పోరాటం టీడీపీకి లాభమా? నష్టమా?
- జగన్ అండ్ కోను శిక్షించడం లేదని పసుపు సైనికుల అసంతృప్తి
- దొరికిన నిందితులను వదిలేస్తున్నారన్న ఆగ్రహం
- జగన్ సన్నిహిత బడా కంపెనీల కొమ్ముకాస్తున్నారన్న అసంతృప్తి
- మరి టీడీపీ అసంతృప్తివాదులు, కమ్మ వర్గమే ఏబీ అసలు లక్ష్యమా?
- అదే నిజమైతే నష్టం టీడీపీకే అంటున్న విశ్లేషకులు
- ఏబీ అవసరం ఏపీకి ఉందన్న 'టోన్' పోల్ సర్వే
- అందరి చూపూ ఏబీ వైపే..

(మార్తి సుబ్రహ్మణ్యం)

రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు ఎట్టకేలకూ గుప్పిట విప్పారు. సస్పెన్స్‌కు తెరదించారు. తాను ఏదైనా పార్టీ పెడతారా? ఉన్న పార్టీల్లో ఒకదానిని ఎంచుకుని అందులో చేరతారా అని స్పష్టం చేయనప్పటికీ.. రాజకీయ అరంగేట్రమయితే చేస్తున్నట్లు ప్రకటించారు. అమలాపురంలోని జగన్ బాధితుడు, దళితుడైన కోడికత్తిశ్రీను ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి.. నైతిక స్థైర్యం ఇచ్చిన ఏబీ తన రాజకీయ అరంగేట్రం ప్రకటనకు, దళితుల అడ్డా అయిన అమలాపురాన్ని ఎంచుకోవడం విశేషం.




మహానాడు ఫోకస్

నిజానికి రాజకీయ రంగప్రవేశం చేస్తారన్న ప్రచారం చాలారోజుల నుంచి జరుగుతున్నదే. ఈలోగా రాష్ట్రంలోని కమ్మ సంఘాలు ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఆయనను ఆహ్వానించాయి. జగన్‌కు కించిత్తు కూడా భయపడకుండా, ఆయనపై న్యాయసమరం సాగించి, చివరికి యుద్ధంలో గెలిచిన ఏబీని కూటమి ప్రభుత్వం ఎందుకు గౌరవించలేదని ఒక్క కమ్మ సంఘాలే కాదు. పార్టీ జెండా ఎత్తిన టీడీపీ శ్రేణులంతా అసంతృప్తి వ్యక్తం చేశాయి.

కమ్మ సంఘాలయితే "ఏబీ కోసం రోడ్డెక్కేందుకు సిద్ధం. మీకు ఓట్లకు, ఎన్నికల్లో డబ్బుకు, పార్టీ జెండా మోసేందుకు, వైసీపీతో యుద్ధం చేసేందుకు, ఆర్థికంగా, శారీరంగా నష్టపోయేందుకు కమ్మవారు కావాలి. కానీ పదవుల దగ్గరకు వస్తే మాత్రం, మా కులం అడ్డు వస్తుందా? ఇదేం పద్ధతి? మీకు

మిగతా.. 2లో




## జగన్‌ను అంతం చేసేందుకు కుట్రలు

- ఈ మేరకు బయటపడ్డ టీడీపీ కుటిల యత్నాలు
- అందులో భాగంగానే ఆయన భద్రతను తగ్గించారు
- కుట్రల్లో భాగంగానే జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడితో మాజీ డీజీపీ ఏబీవీ భేటీ
- ఏబీ వెంకటేశ్వరరావు విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు
- జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడిని కలవడంపై అనుమానాలు
- ఏబీవీ రెచ్చగొట్టే ప్రసంగాలతో సమాజంలో అశాంతిని సృష్టిస్తున్నాడు
- ప్రశ్నించేవారి ఉనికిని లేకుండా చేయడానికే ఏబీవీని ప్రయోగిస్తున్నారు
- వైయస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఫైర్


3లో..



## కోడికత్తి కేసుపై చర్చకు రె'ఢీ'

- టైమ్.. ప్లేస్.. మీరు చెబుతారా? నన్ను చెప్పమంటారా?
- సాక్షికే వస్తానంటూ సవాల్
- వైసీపీ ఆరోపణలపై ఏబీ కౌంటర్
- జగన్‌పై యుద్ధానికి జెండా ఎగరేసిన ఏబీ

2 లో






## పీ4 గురించి తెలియని వాళ్లే ఏదో మాట్లాడుతున్నారు

- మీ జీవితంలో ఒక్క కుటుంబాన్నైనా బాగు చేశారా?
- ఆర్థిక అసమానతలు లేకుండా చేయడం నా జీవితాశయం
- తిరుమలలో గోవులు చనిపోయాయని అబద్ధాలు వల్లిస్తున్నారు
- దేవుళ్లపై దాడులు చేసిన వారికి ఇంత భక్తి ఎక్కడి నుంచి వచ్చింది.?
- కుట్రలను ప్రజలకు తెలిసేలా చేయకుంటే సమాజానికే నష్టం
- 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు
- పేదలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులకు సీఎం సన్మానం

**తాడికొండ:** 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమం గురించి తెలియని కొంతమంది మాత్రమే ఏదేదో మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడేవారు మీ జీవితంలో ఒక్క కుటుంబాన్ని అయినా బాగు చేశారా.? అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పాలకులు అధికారంలో ఉన్నన్నాళ్లూ మంచి పనులు చేయకపోగా, రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. రాజకీయం అంటే అబద్దాలు చెప్పడమా అని నిలదీశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రజావేదిక సభలో మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఎంపికైన వారి సమస్యలు విన్నారు. కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శులను సన్మానించారు. పొన్నెకల్లులో ప్రజల ఆదాయం పెరిగేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, ఈ గ్రామంలో 369 పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 11 మంది ముందుకు వచ్చారని వివరించారు.

### దేవుళ్లపై దాడులు చేసి నీతులు మాట్లాడుతున్నారు

తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయని అబద్ధాలు చెప్తున్నారు. దేవుళ్లపై దాడులు చేసిన మీకు వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి ఎక్కడి నుంచి వచ్చింది.? తిరుమలకు వెళ్లినప్పుడు సాంప్రదాయాలు పాటించని మీరు దేవుళ్ల గురించి మాట్లాడటమా.? గతంలోనూ అంతే... అసలు పింక్ డైమండ్ లేకపోయినా మా ఇంట్లో ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. నేను రూ.100 కోట్లకు పరువునష్టం దావా వేస్తే అధికారంలోకి వచ్చాక అసలు పింక్ డైమండ్ లేదని కోర్టులో కేసు



వెనక్కి తీసుకున్నారు.

బాబాయిని గొడ్డలితో వేసేసి గుండెపోటు అని చెప్పి, తర్వాత నేను చంపించినట్లు ప్రచారం చేసి ఓట్లు వేయించుకున్నారు. ఈ హత్య గురించి ప్రశ్నించిన చెల్లి, అడిగిన వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. వివేకా హత్యలో సాక్ష్యాలు తారుమారు చేయడంతోపాటు సాక్షులను చంపేస్తున్నారు. ఇప్పటికే ఆరుగురు సాక్ష్యులు చనిపోయారు. నేను కూడా గొడ్డలిపోటును గుండెపోటుగా నమ్మి ఒకసారి మోస పోయా.? ఆరోజే ఆలోచించి నిందితులను అరెస్టు చేసి ఉంటే ఏమయ్యేదో ఆలోచించుకోండి. మాటలు చెప్పడం సులభమైన పని...

మిగతా.. 11లో

### ప్రజలు, కార్యకర్తల ఆమోదంతోనే సీట్లు, పదవులు

11 లో



- సర్వే చేసి కొలతలు వేసి హద్దులు గుర్తిస్తాం
- కలెక్టర్లు ప్రతీ మండలంలో పర్యటించాల
- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతి
- భూ భారతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## భవిష్యత్‌లో ఆధార్ లాగే భూధార్

**హైదరాబాద్:** భవిష్యత్‌లో ఆధార్ లాగే భూమికి సంబంధించి భూధార్ తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో వ్యవసాయ భూములను సర్వే చేసి కొలతలు వేసి హద్దులు గుర్తిస్తాం. రెవెన్యూ అధికారులపై దురుద్దేశంతో కొందరు కల్పించిన అపోహలను తొలగిద్దాం. కలెక్టర్లు ప్రతీ మండలంలో పర్యటించాలని ఈ వేదికగా స్పష్టమైన ఆదేశాలుఇస్తున్నా. అందరి సహకారంతో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయండి తెలంగాణ ప్రాంతంలో పోరాటాలన్నీ భూమితోనే ముడిపడి ఉన్నాయి. కొమురం భీమ్ జల్ జమీన్ జంగిల్ పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం, కమ్యూనిస్టు సోదరుల పోరాటాలన్నీ భూమి కోసమే జరిగాయి. గత పాలకులు రెవెన్యూ చట్టాలను మార్చి తెచ్చిన ధరణి ప్రజల పాలిట భూతంగా మారింది. తహసీల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితి తీసుకొచ్చారు.

రెవెన్యూ అధికారులను దోపిడీదారులుగా చిత్రీకరించి లబ్ది పొందాలని ఆనాటి పాలకులు ఆలోచన చేశారు. చట్టాలను చట్టాలుగా మార్చుకుని వేలాది ఎకరాలు కొల్లగొట్టిన మాట వాస్తవం కాదా? అందుకే పేదలకు మేలు చేసేందుకు నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకొచ్చాం.

మిగతా.. 2లో

## అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం

- ఎస్సీ పిల్లలకు అత్యున్నతమైన విద్య అందించడమే లక్ష్యం
- మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం
- గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేస్తే... మేము నిర్మిస్తున్నాం..
- దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్
- అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది
- అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ సాయంతో నాడు విదేశాల్లో చదివి, నేడు ఉద్యోగం చేస్తున్న వారితో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు



**అమరావతి:** దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

మిగతా.. 11లో

## అడవులపై బుల్డోజర్లు

- తెలంగాణ సర్కారు ప్రకృతి విధ్వంసం
- వన్యప్రాణులకు ప్రాణహాని
- హర్యానా సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



3 లో



3 లో

## అక్రమ మద్యం దందాపై ముఖేష్‌కుమార్ మీనా ఉక్కుపాదం





## మహనీయులను అగౌరవ పరచడం మంచిది కాదు

- కేసీఆర్‌పై అక్కసుతోనే సీఎం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించలేదు
- అంబేద్కర్ జయంతి రోజున దళితులపై ఇంతటి కర్కశత్వమా?
- అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందా.. రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందా?
- దళితుల బట్టలు విప్పి అరెస్టు చేసేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారు?
- ఎవరి దన్ను చూసుకొని పోలీసులు విర్రవీగుతున్నారు
- ఎమ్మెల్సీ కవితతో బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ భేటీ

**హైదరాబాద్:** మహనీయులను అగౌరవ పరచడం ఏమాత్రం మంచిది కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా

మిగతా.. 2లో



## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

- 3 గ్రూపులుగా ఉపకులాల వర్గీకరణ

**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణపై తెలంగాణలో సోమవారం నాడు కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీఓను విడుదల చేసింది. మొత్తం 59 ఉపకులాలను

మిగతా.. 2లో

## ఆంధ్రజ్యోతి.. దమ్ములేని దినపత్రిక!

ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లక్ష కోట్ల రూపాయల రెండు కుటుంబాల కబంధ హస్తాల్లో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో ఉంది. ఒకరు తాడేపల్లిలో పాలస్ కడితే, ఇంకొకరు అమరావతి నడిబొడ్డులో ఐదెకరాలలో పాలస్ కడుతున్నారు.

వైసీపీ నాయకుడు ప్రైవేట్ జెట్టులో ఐరోపా వెళితే, టీడీపీ నాయకుడు ప్రైవేట్ జెట్టు లేకుండా ఊరు దాటరు. రెండు ప్రత్యర్థి పార్టీలకు వ్యాపార మిత్రులు మాత్రం ఒకే గుంపు. అవే షిరిడీలు, అవే మేఘాలు, అవే ఆరోబిందోలు, అవే అధానీలు, అవే axis ఎనర్జీలు, విద్యుత్తు కాంట్రాక్టులు, వేల ఎకరాల భూపందేరాలు, మైన్ల దోపిడీలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కమిషన్లు!

ఈ రెండు పార్టీలు, ప్రజల చెవుల్లో పూలు పెట్టే పనికిమాలిన అంశాల మీద రచ్చ రచ్చ చేసి జనాలను పక్కదారి పట్టిస్తాయి. అంతే కానీ, కమిషన్ల బనకచర్ల ప్రాజెక్టు గురించి కానీ,


మిగతా.. 2లో











జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 ||






## ఆంధ్రజ్యోతి.. దమ్ములేని దినపత్రిక!

**మొదటి పేజీ తరువాయి..**

ఎందుకు కావాలో అంతుచిక్కని అమరావతి విమానాశ్రయం గురించి, సెకీ అదానీ లక్ష కోట్ల దోపిడీ గురించి, షిరిడీ సాయి మూడు వేల రూపాయల స్మార్ట్ మీటర్ పాతిక వేలకు ప్రజలకు అంటగట్టే విషయం మీద గొడవలు, ధర్నాలు, ఆందోళనలు ఉండవు. వంశీ, వర్రా, కిరణ్, శ్రీ రెడ్డి, బోరుగడ్డ, పోసాని గొడవలతో మన రోజు గడిచిపోవాలి.

ఏబీవీ గారు నిఖార్సైన పోలీసు అధికారి. ఆయన జగన్ ని నిలదీసినప్పుడు.. మొదటి పేజీలో కథనాలు ప్రచురించాయి ఆంధ్ర జ్యోతి, ఈనాడు. ఆయన ఆర్థిక సామాజిక సిద్ధాంతాలను వంద వారాలకు మించి మేథో మథనం శీర్షికన ప్రచురించింది దమ్మున్న పత్రిక ఆంధ్రజ్యోతి.

అదే ఆంధ్రజ్యోతి, నిన్న ఏబీవీ రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నాను అని పత్రికా సమావేశం పెట్టి చెబితే, వార్త కూడా రాయలేదు. ఈనాడు ముక్కుతా మూలుగుతా 13వ పేజీలో ఒక ముక్క రాసింది. దానర్థం, లక్ష కోట్ల రూపాయల కుటుంబం నిర్ణయిస్తుంది దమ్మున్న పత్రికలలో ఏమి రాయాలి అనేది.

కాబట్టి సర్వజనులు గమనించాల్సిందేంటంటే, మీరు ఈ రెండు రాజకీయ కుటుంబాల చేతిలో కీలు బొమ్మలు. వాళ్ళు ఏది రాయనిస్తే అదే వార్త. వాళ్ళు గీసిన గీత లోపలే మన విన్యాసాలు ఉండాలి. దాటటానికి వీల్లేదు. వంశీ, వర్రా, కిరణ్, శ్రీ రెడ్డి, బోరుగడ్డ, పోసానిల స్థాయి దాటి మన ఆలోచనలు ముందుకు పోవడానికి వీలులేదు. నూతన ఆలోచనలు, పారదర్శక వ్యవస్థల నిర్మాణం, ప్రత్యామ్నాయ రాజకీయాలు, అవినీతి మీద పోరాటం వంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు చేస్తే, ఖబడ్దార్!



(నలమోతు చక్రవర్తి)

## కోడికత్తి కేసుపై చర్చకు రె'ఢీ'

- ◆ టైమ్.. ప్లేస్..మీరు చెబుతారా? నన్ను చెప్పమంటారా?
- ◆ సాక్షికే వస్తానంటూ సవాల్
- ◆ వైసీపీ ఆరోపణలపై ఏబీ కౌంటర్
- ◆ జగన్‌పై యుద్ధానికి జెండా ఎగరేసిన ఏబీ

విజయవాడ: ‘ ప్లేస్ నువ్వు చెప్పినా సరే, నన్ను చెప్పమన్నా సరే. టైమ్ నువ్వు చెప్పినా సరే. నన్ను చెప్పమన్నా సరే’ అంటూ.. సమరసింహారెడ్డి సినిమాలో బాలయ్య చేసిన సవాలునే ఇప్పుడు, మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు జగన్ పార్టీపై సంధిస్తున్నారు. జగన్‌పై యుద్ధానికి రె'ఢీ' అని 24 గంటల క్రితం ప్రకటించిన మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు అప్పుడే రంగంలో దిగిపోయారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ హత్యకు తాను కుట్ర పన్నుతున్నానంటూ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై, ఏబీ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. కోడికత్తి శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ఏబీ తీరు చూస్తే, జగన్ హత్యకు కుట్ర పన్నుతున్నట్లుందని ఆరోపించిన శ్రీకాంత్‌రెడ్డికి ఏబీ ఘాటైన సవాల్ విసిరారు.

‘గడికోట శ్రీకాంత్‌రెడ్డి గారూ..సాక్షి చానెల్‌లో ఓపెన్ డిబేట్ పెట్టమని కోరాను. మీరు కూడా పాల్గొనవచ్చు’ అని ఎక్స్ వేదికగా సవాల్ విసిరారు. అంతకుముందు ‘సాక్షి వారూ కోడికత్తి శ్రీను కి జగన్ వల్ల జరిగిన అన్యాయం, ఆ కేసులో అన్ని విషయాలపై ఓపెన్ డిబేట్‌కి నేను సిద్ధం. మీ చానెల్‌లోనే పెట్టండి. డేట్ టైమ్ మీ ఇష్టం’ అంటూ మరొక ట్వీట్ చేశారు.

అదే సమయంలో తనను విమర్శించిన కృష్ణవేణి అనే వైకాపా మహిళా నేతకు, ‘కృష్ణవేణి గారూ.. కోడికత్తికేసులో కుట్ర ఉంది అనే అనుమానాలు నివృత్తి చేసుకోవాలనుకుంటె అన్ని వివరాలతో నేను సిద్ధం. ఓపెన్ డిబేట్ చేద్దాం. మీరు వందమంది వచ్చినా పర్వాలేదు. మీరన్నా ఆర్గనైజ్ చేయండి. నన్ను చేయమన్నా చేస్తాను. డేట్ అండ్ టైమ్ మీ ఇష్టం’ అని ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.

# ఏబీతో నష్టం ఎవరికి?

**మొదటి పేజీ తరువాయి..**

మా కులం అవసరం లేదని నేరుగా చెప్పండి. తర్వాత మాకేం చేయాలో తెలుసు. మీవల్ల నష్టపోయిన ఏబీకి ఎందుకు పదవి ఇవ్వలేదు? జగన్‌కు లొంగిపోతే ఆయన అప్పుడే డీజీపీ అయ్యేవారు కదా? అంటే మీకు పనిచేసిన వాళ్లు నష్టపోయి, నాశనమయినా పర్వాలేదా? మీకు మాత్రం పదవులు కావాలా? ఇకపై అది కుదరదు” అంటూ ఇబ్రహీంపట్నం కమ్మసంఘం వేదికపై మొదలైన కమ్మనేతల ప్రశ్నలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

దానితో ప్రభుత్వం దిద్దుబాటు చర్యకు దిగి, ఆయనను అప్రాధాన్యమైన పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. అయితే ఆ కార్పొరేషన్ ఎండీగా ఉండేది ఐపిఎస్ ఐజి స్థాయి అధికారి. ఆయన కింద ఒక డీజీపీ స్థాయి అధికారి పనిచేస్తారా అన్న కనీసస్పృహ, చైర్మన్‌తోపాటు ఎండి ఇచ్చి గౌరవించాలన్న జ్ఞానం కూడా లేని పాలకుల తీరు విమర్శల పాలయింది. ఇప్పటిదాకా ఏబీ ఆ పదవి తీసుకోలేదు. దానిపై కూడా పార్టీ వర్గాల్లో పెద్ద చర్చ జరిగింది.

బాబు సీఎంగా ఉన్నప్పుడు జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య సమయంలో.. ఏబీ ఇంటెలిజన్స్ ఏడీజీగా ఉంటే, ఠాగూర్ డీజీపీగా ఉన్నారు. లా అండ్ ఆర్డర్‌కు మరో అధికారి బాసుగా ఉన్నారు. ఆ తర్వాత ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏబీతోపాటు, అరడజనుమందిని అక్కడి నుంచి తప్పించారు. జగన్ సీఎంగా వచ్చిన తర్వాత ఏబీకి ముందు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా, తర్వాత సస్పెండ్ చేసిన జగన్.. బాబు సర్కారులో డీజీపీగా ఉన్న ఆర్‌పి ఠాగూర్‌ను మాత్రం ఆర్టీసీ ఎండీగా నియమించింది. తర్వాత మళ్లీ ఆయనను విజలెన్స్ కమిషనర్‌గా నియమించింది. ఎన్నికలకు కొద్దినెలల ముందు బయటకొచ్చిన ఠాకూర్, మరొక మాజీ ఐజీ టీడీపీకి వివిధ రూపాల్లో సేవచేశారు. ఏబీ మాత్రం జగన్‌పై న్యాయపోరాటం చేసే పనిలో ఉన్నారు.

సీన్ కట్ చేస్తే.. కూటమి అధికారంలోకి వచ్చిన చాలా నెలల తర్వాత, ఏబీని పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన ప్రభుత్వం, జగన్ ప్రభుత్వంలో కీలక పోస్టింగులు చేసిన ఆర్‌పి ఠాకూర్‌ను మాత్రం సలహాదారుగా నియమించి, ఢిల్లీకి పంపడం టీడీపీ శ్రేణులను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ నిర్ణయంపై అటు పోలీసు శాఖలోనూ విస్మయం వ్యక్తమయింది.ఇది ఒకరకంగా ఏబీని అవమానించినట్లేనన్న వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు సీఐల నుంచి ఎస్పీల వరకూ జరిగిన పోస్టింగులన్నీ ఠాకూర్‌తోపాటు, ఒక మాజీ ఐజి కలసి చేశారన్న ప్రచారం తీవ్ర స్థాయిలోనే జరిగింది. తమకు నచ్చిన రిటైర్డ్ అధికారులను, సర్వీసులో ఉన్న జోన్‌కు ఒకరిని నియమించుకుని సీఐ, డీఎస్పీల పోస్టింగులు ఇచ్చారన్నది అప్పట్లో జరిగిన చర్చ.

ప్రధానంగా రాజధాని గుంటూరు రేంజికి వారి తరపున పనిచేసిన ఓ డీఎస్పీ సిఫార్సుల మేరకే, ఆ రేంజిలో పోస్టింగులు దక్కాయని.. తర్వాత ఆయన మంగళగిరి కోరుకున్నప్పటికీ, బాపట్ల జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారన్న చర్చ పోలీసు శాఖలో జరిగిన విషయం తెలిసిందే. నిజానికి ఈ మొత్తం పోస్టింగుల వ్యవహారంలో ఏబీ కీలకపాత్ర పోషించారన్న ఆరోపణలు వైసీపీ అనుకూల మీడియాలో వచ్చినప్పటికీ, అందులో ఆయన పాత్ర శూన్యమేనని తర్వాత పోలీసుశాఖ వర్గాలు స్పష్టం చేశాయి. అది వేరే విషయం.

అసలు ఏబీకి సలహాదారు పదవి ఇచ్చి, జగన్‌పై కేసుల వ్యవహారాన్ని అప్పగిస్తారన్న ప్రచారం జరిగింది. అందుకు భిన్నంగా జరగడమే వారి విస్మయానికి కారణం. నిజానికి ఏబీకి ఇచ్చిన ఆ పదవి కూడా కార్యకర్తలు, కమ్మసామాజికవర్గ ఒత్తిళ్ల మేరకు ఇచ్చిందే తప్ప, ఆయనపై ప్రేమతో కాదన్న వ్యాఖ్యలు వినిపించిన విషయం తెలిసిందే. కూటమి అధికారంలోకి వచ్చిన చాలాకాలం తర్వాత మాత్రమే, ఏబీపై జగన్ సర్కారు పెట్టిన కేసులను ఎత్తివేసింది.

అలాగే ఇప్పటివరకూ ఆయన పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకపోవడం బట్టి.. జగన్‌పై ఏబీ చేసిన పోరాటానికి విలువ లేదని, ఆయనను టీడీపీ నాయకత్వం అన్యాయం చేసిందన్న భావనతో పార్టీ శ్రేణులు, సోషల్‌మీడియా వారియర్స్ పోస్టింగులు పెట్టారు.

దానికి కారణం లేకపోలేదు. జగన్ జమానాలో.. టీడీపీ, జనసేన నేతలు కేసుల భయానికి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో దాక్కుని వ్యాపారాలు చేసుకుంటున్న సమయంలో.. జగన్‌పై కాలుదువ్వింది ఇద్దరే ఇద్దరు. వారిలో ఒకరు నాటి వైసీపీ రెబల్ ఎంపి రఘురామకృష్ణంరాజు. మరొకరు ఏబీ వెంకటేశ్వరరావు!

రఘురామరాజు వైసీపీ సర్కారుపై గళం విప్పిన తర్వాతనే, జనంలో తిరుగుబాటు మొదలయింది. కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత హైదరాబాద్, అమెరికా, ఆస్ట్రేలియా సహా వివిధ ప్రాంతాల్లో తెలుగువారు, టీడీపీ అభిమానులు నిర్వహించిన సభలకు రఘురామరాజు హాజరైతే, వేలమంది కార్యకర్తలు తరలివచ్చారు.ఆయనకు ఎక్కడికి వెళ్లినా జనహారతి లభించేది. అసలు చ్చబండను, సోషల్‌మీడియాలో లక్షల సంఖ్యలో చూసేవారు. అసలు ఆ సమయంలో రాజును, మిగిలినవారి కంటే కమ్మవర్గమే సొంతం చేసుకోవడం విశేషం.

అదే సమయంలో జగన్‌పై యుద్ధం చేస్తున్న ఏబీకి సైతం తెలుగువారు, టీడీపీ కార్యకర్తలు, కమ్మసామాజికవర్గంలో విపరీతమైన ఇమేజ్ ఏర్పడింది. ఆయన ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలు హారతిపట్టారు. విదేశాలకు వెళ్లినప్పుడూ అవే దృశ్యాలు. దానితో ఆయనకు ప్రధానంగా కమ్మవర్గం సానుభూతి, మద్దతుగా నిలిచింది. ఆయనను ఇప్పటికీ రాష్ట్రంలోని కమ్మసంఘాలు తమ సమావేశాలకు ఆహ్వానిస్తున్నారంటే, టీడీపీలోని కమ్మ సామాజికవర్గం, ఏబీని వారు ఏ స్థాయిలో సొంతం చేసుకుందో అర్ధమవుతోంది.

ఈ నేపథ్యంలో ఏబీ రాజకీయ అరంగేట్రం ఏ పార్టీకి లాభం? ఏ పార్టీకి నష్టం అన్న చర్చకు తెరలేచింది. తనకు జగన్‌తో వ్యక్తిగత వైరం లేదని, ఆయన అవినీతిపైనే తన పోరాటమని చెప్పిన ఏబీ ప్రకటనను పక్కనపెడితే.. ఇప్పుడు జగన్ అవినీతి గురించి ప్రజలకు చెప్పి, ఆయనపై పోరాటం చేయడం వల్ల ఉపయోగం ఏమిటన్నది చాలామంది ప్రశ్న.




ఎందుకంటే జగన్ అవినీతిపరుడు, హత్యలను ప్రోత్సహిస్తారు. కులాలను విడదీసి అమరావతిని చంపేశారని టీడీపీ, జనసేన ఐదేళ్లు పాటు అదేపనిగా ఆరోపణలు చేసింది. టీడీపీపై సానుభూతి–జగన్‌పై ద్వేషం ఉన్న కొన్ని మీడియా సంస్థలు కూడా ఐదేళ్లు అదేపనిగా జగన్ సర్కారు అవినీతిని పుంఖాను పుంఖాలుగా రాశాయి. జనం కూడా వాటిని నమ్మి జగన్ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఫలితంగా అవమానభారంతో జగన్ అసెంబ్లీకి సైతం రాలేని దుస్థితి.

కానీ ఇప్పటికీ కూటమి నేతలు.. ఈ తొమ్మిదినెలల్లో తామేమి చేశామో జనంలోకి వెళ్లి ప్రచారం చేసుకోకుండా, ఇంకా జగన్ ఐదేళ్లనాటి అవినీతినే రామనామంలా, జగన్నామస్మరణ చేయటమే ఆశ్చర్యం. బాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా ఇదే జరిగింది. చేసింది చెప్పుకోకుండా, జగన్‌పైనే దృష్టిపెట్టి ఆయనపై ఆరోపణలు చేసేందుకే పరిమిత మయ్యారు.

జైలుకెళ్లిన జగన్‌ను నమ్ముతారా అని అదే పనిగా ప్రచారం చేసినప్పటికీ, జనం జగన్‌ను సీఎంను చేశారు. ఇప్పటికీ అవే ఆరోపణలు చేస్తే జనం వాటిని పట్టించుకుంటారా? అవినీతి ఆరోపణలపై జైలుకు వెళ్లారని తెలిసినా జగన్‌కే జైకొట్టినప్పటికీ, ఇంకా పాత స్కూలు సిలబస్, పాతకాలపు రాజకీయాలు కొనసాగించడమే విచిత్రం. ఇప్పుడు ఏబీ చేసిన వ్యాఖ్యలు పరిశీలిస్తే, ఆయన కూడా అదే దారిలో వెళుతున్నారా? అన్న సందేహాలు తలెత్తడం సహజం.

### ఇంకా పాత చింతకాయ వ్యూహాలేనా?

గతంలో చంద్రబాబును కూడా కాంగ్రెస్ పార్టీ.. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారంటూ, బాబుపై ఎన్టీఆర్ మాట్లాడిన వీడియోలు ప్రచారంలోకి పెట్టింది. అయినా బాబును జనం గెలిపించారు. మళ్లీ తర్వాత ఎన్నికల్లోనూ అదే ప్రయోగం చేసి, విఫలమయ్యారు. పవన్ గతంలో బాబు–బీజేపీని విమర్శిస్తూ మాట్లాడిన వీడియోలను, గత ఎన్నికల్లో వైసీపీ విడుదల చేసింది. అయినా జనం కూటమిని గెలిపించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు పవన్‌పై అవే విమర్శలు చేస్తున్నారు. విచిత్రంగా ఇలాంటి ఆరోపణలు చేసే నేతలంతా, ఒకప్పుడు తాము విమర్శించిన పార్టీలో పనిచేయడమే విచిత్రం.

కాలం మారి, తరం మారినా రాజకీయ పార్టీల దృష్టికోణం, రాజకీయ వ్యూహాలు మారకుండా, ఇంకా పాతచింతకాయపచ్చడినే అనుసరించడమే ఆశ్చర్యం. చాలా విషయాల్లో కార్పొరేట్ రాజకీయాలు చేస్తున్న టీడీపీ నాయకత్వం.. ఇంకా ఈ విషయంలో పాతచింతకాయ వ్యూహాలను అనుసరించడమే వింత.

### ఏబీ కూడా అదే తప్పు చేస్తున్నారా?

ఇప్పటికే 11 సీట్లను పరిమితమైన జగన్ గత అవినీతిని, కొత్తగా చెప్పడం వల్ల వచ్చే అదనపు ప్రయోజనం ఏమిటి? జగన్ అవినీతిపరుడు, ఆయన పాలన భరించలేకనే కదా కూటమిని గెలిపించింది? అవన్నీ మళ్లీ ఇప్పుడు ఆరోపించడం చూస్తే అధికారంలో ఉంది వైసీపీనా? కూటమినా?.. అంటే ఈ తొమ్మిదినెలల్లో కూటమి సాధించిన విజయాలేమీ లేక జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారా? అన్న సందేహం రావడం సహజం.

ఇప్పుడు రాజకీయ నాయకుడి అవతారమెత్తనున్న ఏబీ కూడా.. కూటమి చేస్తున్న వ్యూహాత్మక తప్పిదమే చేస్తున్నారా? అన్న సందేహం రాక తప్పదు.

నిజానికి ఏబీ ఇప్పుడు కొత్తగా జగన్‌ను సాధించడానికి ఏమీ లేదు. ఆయనపై కేసులన్నీ ఈడీ, సీబీఐ, ఐటి, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి వాటిపై ఏబీ పోరాడి చేసేదేమీ ఉండదు. అందుకు ఆయన శక్తి, స్థాయి సరిపోదు. అయితే.. జగన్ జమానాలో జరిగిన అవినీతి అక్రమాలను తేల్చి, ఆయనను, ఆయనతో లబ్దిపొందిన వారిని విచారించి అరెస్టు చేయాలని మాత్రం, ఏబీ రాజకీయనాయకుడిగా కూటమిని డిమాండ్ చేయగల హక్కు ఉంటుంది.

### ఏబీ ఆ సాహసం చేయగలరా?

జగన్ జమానాలో టీడీపీ బాధితులకు చట్టపరంగా న్యాయం చేయాలని ఏబీ డిమాండ్ చేసి.. వాటినే అజెండాగా పెట్టుకుని డిమాండ్ చేసే అవకాశం ఆయనకు ఉంటుంది. వివేకా హత్య కేసు విచారణ లొసుగును ఇప్పుడు బయటపెట్టే స్వేచ్ఛ లభించింది. ప్రధానంగా టీడీపీ శ్రేణులు, నాయకులు కోరుకుంటున్నట్లు.. జగన్ బినామీ కంపెనీ అని గతంలో టీడీపీ ఆరోపించిన షిర్డిసాయిబాబా ఎలక్ట్రికల్స్, మేఘా కంపెనీలకు ఇచ్చిన భూములు స్వాధీనం చేసుకుని, వాటి ఒప్పందాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, రాజకీయనాయకుడి అవతార మెత్తిన ఏబీ ఇప్పుడు మీడియా ముఖంగా నిలదీసే అద్భుత అవకాశం. ఎందుకంటే ఇలాంటివాటిపై ఇప్పటివరకూ ఎవరూ నిలదీసే ధైర్యం లేదు కాబట్టి! ఆ పని చేస్తే ఏబీ కార్యకర్తల్లో మరోసారి హీరో అవుతారు.

ఇవన్నీ లక్షలాది మంది టీడీపీ కార్యకర్తల మనోభావాలే. మరి వాటిని ఏబీ తన అజెండాగా మార్చుకుని, ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిం చగలరా? కార్యకర్తల పక్షాన నిలబడి వారి భుజంపై నుంచి సర్కారుపై ప్రశ్నాస్త్రాలు పేల్చగలరా అన్న కార్యాచరణపైనే.. ఆయన భవిష్యత్తు– తాను ఆశించిన వర్గాల వారి మద్దతు ఆధారపడి ఉంది.

### ఏబీవీతో ఎవరికి లాభం?

నిజానికి ఏబీ రాజకీయ అరంగేట్రంతో ఏ పార్టీకి లాభం? ఏపార్టీకి నష్టం అన్న అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు సహజంగా టీడీపీకే లాభమని వాదిస్తుండగా, ఆ పార్టీకే నష్టమని మరికొందరు వాదిస్తున్నారు. విశ్లేషకుల అంచనా మాత్రం భిన్నంగా ఉంది. ప్రస్తుత కూటమి సర్కారు జగన్, ఆయన పార్టీ నాయకులపై చర్యలకు సంబంధించి అనుసరిస్తున్న నాన్చుడు వైఖరిపై లక్షలాదిమంది కార్యకర్తలు, కరుడుగట్టిన పార్టీ సైనికులు అసంతృప్తితో రగిలిపోతున్నారు.

జగన్ జమానాలో అధికారం అనుభవించిన అధికారులకు కీలక పోస్టింగులు, జగన్ బినామీ కంపెనీలకు కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులు, వేలకోట్ల కుంభకోణాలకు పాల్పడ్డ అధికారులను వదిలేయటం, కిరణ్ వంటి సొంత పార్టీ కార్యకర్తకు ముసుగువేసి జైలుకు పంపిస్తున్న చర్యలను సగటు కార్యకర్త మాత్రమే కాదు. పార్టీ కోసం అన్నిరకాలుగా నష్టపోయిన కమ్మ వర్గంలోనేప్రధానంగా కోపం కట్టలు తెగుతోంది.

### ఏబీ తమ్ముళ్లకు ప్రత్యామ్నాయవేదిక అవుతారా?

ఇప్పుడు ఏబీ రాజకీయరంగ ప్రవేశం ఫలితంగా.. జగన్ బాధితులు, కమ్మ సామాజికవర్గానికి ఏబీ వేదిక అవవచ్చన్నది విశ్లేషకుల మనోగతం. గత ఐదేళ్లలో జగన్‌పై యుద్ధం చేసి సంపాదించుకున్న హీరోవర్షిప్.. ఇప్పుడు జగన్‌ను ఏమీచేయలేని టీడీపీపై అసంతృప్తితో రగిలిపోతున్న తమ్ముళ్లకు ఏబీ మార్గదర్శి కావచ్చన్నది విశ్లేషకుల అంచనా.

‘టీడీపీలో తీవ్ర అన్యాయానికి గురైనవారికి ఒక వేదిక ఏబీ వెంకటేశ్వరరావు క్రియేట్ చేయబోతున్నారు. వైసిపికి వేదికగా టిడిపి మారినప్పుడు ప్రత్యామ్నాయాలు అవే పుట్టుకువస్తాయి. మేమే తోపు. వైసీపీ వారికి మంత్రి పదవులిస్తాం. చీఫ్ సెక్రటరీలు చేస్తాం. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ జగన్‌మనిషి నరెడ్డికి 8500 ఎకరాలు లాండ్ ఇస్తాం అంటే భరించే ఓపిక లేని వారికి ఏబీ ఒక ఆశాకిరణం. భువనేశ్వరిని తిట్టినవారిని వదిలేసి, భారతీరెడ్డిని ఒక్కమాట అని సారీ చెప్పిన వాడిని ముసుగుతగిలించిన వారికి ఏబీ ఒక ప్రత్యామ్నాయం. సజ్జల, పెద్దిరెడ్డి, ద్వారంపూడి, అంబటి, కొడాలి, సాయిరెడ్డి, రోజా, రజని, అనిల్‌యాదవ్, జగన్‌రెడ్డిని శిక్షించే వారికి ఒక వేదిక ఏబీ. మా ఓట్లు, డబ్బులు కావాలి. మీకు ఏమీ చేయను అనేవారికి ఒక వేదిక ఏబీ. అలా నిర్లక్ష్యానికి గురైన కేసీఆర్ వేదిక టీఆర్ఎస్. అంతా మేమే. మా ఇష్టం ఇక నడవదు” అంటూ టీడీపీకి చెందిన రాజకీయ విశ్లేషకుడు, గూడూరు వెంకటేశ్వరరావు పెట్టిన పోస్టింగ్ రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

### ఏబీ ఎంతమందిని ప్రభావితం చేస్తారు?

‘రాజకీయాలంటే పార్టీలు, పదవులు కాదు. నా ఉద్దేశంలో మెరుగైన భవిష్యత్తు కోసం సమాజాన్ని నడిపించడంలో చురుకైన పాత్ర పోషించడమే. ప్రజల ఆలోచనలను నాకు జ్ఞానం ఉన్నంతమేర ప్రభావితం చేయడం కోసం రాజకీయాల్లోకి వస్తున్నా’నని ఏబీవీ.. తన నయా రాజకీయ ప్రస్థానంలో ఎంతమందిని ప్రభావితం చేస్తారో చూడాలి. అయితే ఏబీ రాజకీయ రంగప్రవేశంపై తెలుగువన్ చానెల్.. ‘ ఏపీలో ఇప్పుడు ఏబీ వెంకటేశ్వరరావు అవసరం ఉందా’ అంటూ నిర్వహించిన పోల్‌లో అవసరం ఉందని 79 శాతం మంది స్పష్టం చేయగా, అవసరం రావచ్చని 5 శాతం మంది పేర్కొనడం విశేషం. సహజంగా కృష్ణాజిల్లా వాళ్లు ఒకతరం ముందు ఆలోచిస్తారన్నది అందరికీ తెలిసిందే. అందుకే ఆ జిల్లా వాళ్లను చూస్తే ఎంతపెద్ద పార్టీలకయినా భయం. అసలు జగన్ అధికారంలోకి రాకుండా, నిధుల సమీకరణ చేసింది కృష్ణా జిల్లా కమ్మవారు కాబట్టే, ఆయనకు ఆ కులంపై పీకల్లోతు కోపం. కృష్ణా జిల్లా కమ్మవారి ఆలోచనలే తెలుగు రాష్ట్రాల కమ్మవారిని నడిపిస్తుంటాయి. పైగా కమ్మ సామాజికవర్గం బలం ఉన్న ఆయనకు ఇప్పటికే ఆ వర్గంతోపాటు.. జగన్ బాధిత బీసీ, ఎస్సీలు దన్నుగా నిలుస్తున్నారు. ఆత్మగౌరవం ఎక్కువగా ఉండే ఏబీ మరి దానిని ఎలా సద్వినియోగం చేసుకుంటారో చూడాలి.

### ఏబీవీ వైపు నిలిచేదెవరు?

రాజకీయ ప్రవేశంపై ఏబీ ప్రకటన తర్వాత ఆయన ఏ పార్టీలోనయినా చేరతారా? లేక సొంత పార్టీ పెడతారా? అన్న చర్చకు తెరలేచింది. నిజానికి ఏబీ కంటే ముందు ఇద్దరు అధికారులు కూడా ఇలాగే ఆవేశపడి, రాజకీయాల్లోకి వచ్చి తమకు ఎదురైన చేదు అనుభవాలతో, తర్వాత వెనకడుగువేయాల్సి వచ్చింది.లోక్‌సత్తా సంస్థకు ఊపిరిపోసిన మాజీ ఐఏఎస్ జయప్రకాష్‌నారాయణ తన పదవికి రాజీనామా చేసి, రోడ్డెక్కారు. తన ప్రసంగాలతో లక్షలాదిమందిని ప్రభావితం చేశారు. ప్రధానంగా కమ్మ వర్గాన్ని ఆకర్షించారు. ఫలితంగా ఆయన పార్టీ పోటీ వల్ల, టీడీపీ దాదాపు 75 నియోజకవర్గాల్లో ఓటమిపాలయి, వైఎస్ సీఎం అయేందుకు కలసివచ్చింది. తర్వాత ఎమ్మెల్యే అయిన జెపి, స్వయంగా అసెంబ్లీ ఆవరణలో తనపై దాడి జరిగినా, పోలీసులకు ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోయారు. ఆ తర్వాత పార్టీని రద్దుచేసుకున్నారు.

ఇక జగన్‌ను అరెస్టు చేసిన సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ కూడా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన యువతను బాగా ఆకర్షించారు. బలిజ వర్గాన్ని కూడా ఆకట్టుకున్నారు. కానీ ఎన్నికల్లో స్వయంగా ఆయనే ఓడిపోయి, జనసేనలో చేరి, మళ్లీ బయటకు వచ్చారు. అయితే, జెడి ఒక్కసారి కూడా జగన్‌ను పేరుపెట్టి విమర్శించేందుకు సాహసించలేదు.

### ఏబీకి మీడియా సహకరిస్తుందా?

కానీ ఏబీ వైఖరి వారిద్దరికీ భిన్నం. తాను జగన్‌పై యుద్ధం చేస్తానని ముందస్తుగానే ప్రకటించారు. అయితే ఎవరి మద్దతు లేకుండా ఆయన, ఒంటరిగా ఎన్నాళ్లు పయనిస్తారన్నదే ప్రశ్న. రాజకీయాల్లోకి రాకముందు వరకూ జగన్ వ్యతిరేక మీడియా ఆయనకు ప్రాధాన్యం ఇచ్చింది. కానీ రాజకీయ రంగ ప్రవేశం తర్వాత.. టీడీపీకి నష్టం కలిగించే వైఖరిని, ఆ మీడియా సంస్థలు అంగీకరించవు. ఆయనకు పెద్దగా ప్రచారమూ ఇవ్వవన్నది బహిరంగ రహస్యం.

అమలాపురం వేదికగా ఏబీ చేసిన రాజకీయరంగ ప్రవేశ ప్రకటనకు, అవి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడమే అందుకు చిరు నిదర్శనం. అయితే ప్రధాన మీడియా ఆయనకు పెద్దగా ప్రచారం ఇవ్వకపోయినా, టీడీపీ విధానాలను విమర్శిస్తూ–కార్యకర్తల తరపున గళం విప్పుతున్న యూట్యూబ్ చానెళ్లు, కమ్మసంఘాలు, కరుడుకట్టిన టీడీపీ సోషల్‌మీడియా సైనికులు దానికి విశేష ప్రచారం కల్పించడం ప్రస్తావనార్హం. పైగా టీడీపీ కార్యకర్తల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తే, ప్రభుత్వం నుంచి మునుపటి సహకారం–సానుభూతి ఉండదు.

ఆయన రాజకీయ నడక, నడత ఏమిటన్నది ఇంకా స్పష్టం కాకపోయినా.. టీడీపీలోని జగన్ బాధితులు, ఆ పార్టీ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై అసంతృప్తిగా ఉన్న కమ్మ సామాజిక వర్గం, జగన్‌పై మెతకవైఖరి అనుసరిస్తున్నందుకు విరుచుకు పడుతున్న యూట్యూబులు, వెబ్‌సైట్లు, పార్టీ సైనికులు మాత్రం ఆయనను అనుసరిస్తారన్నది సుస్పష్టం.

## భవిష్యత్‌లో ఆధార్ లాగే భూధార్

**మొదటి పేజీ తరువాయి..**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతిని ప్రారంభించుకున్నాం. పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో చేపడుతున్నాం. వివాద రహిత భూ విధానాలను



తీసుకురావాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంది. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువ చేయాలనేదే మా ఉద్దేశం.

గత పాలకుల్లా మిమ్మల్ని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ఆలోచనకు మేం వ్యతిరేకం. ఆనాటి ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారులపై అసెంబ్లీ సాక్షిగా ఏం మాట్లాడారో మీకు తెలుసు. మేం అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా ఉంటాం. కానీ వ్యవస్థపై కాదు. మేం చేసే తప్పులకు మిమ్మల్ని దోషులుగా నిలబెట్టే విధానానికి నేను వ్యతిరేకం.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి..

3 గ్రూపులుగా ఎస్సీలను వర్గీకరించారు. విద్య, ఉద్యోగాలు, సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా అత్యంత వెనుకబడిన కులాలను గ్రూప్–1గా, మధ్యస్తంగా లబ్ధిపొందిన కులాలను గ్రూప్–2గా, మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలను గ్రూప్–3లో చేర్చినట్లు ఎస్సీ వర్గీకరణ జీవోలో పేర్కొన్నారు.గ్రూప్ ఏలో ఉన్న వారికి ఒక శాతం రిజర్వేషన్, గ్రూప్ బీ లో ఉన్న వారికి 9 శాతం, గ్రూప్ సీలో ఉన్న వారికి 5 శాతంగా రిజర్వేషన్ అమలు చేయనున్నారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ఎస్సీ వర్గీకరణ జీవోను తెలంగాణ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.

## మహనీయులను అగౌరవ పరచడం మంచిది కాదు

మొదటి పేజీ తరువాయి..

నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహానికి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్, ఇతర నాయకులతో కలిసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కేసీఆర్ మీదఅక్కసుతోనే ముఖ్యమంత్రి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి నివాళులర్పించలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.. అందుకే ఆయన విగ్రహం వద్దకు రాలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదన్న విషయం ముఖ్యమంత్రి గమనంలోకి తీసుకొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని కేసీఆర్ ప్రభుత్వంలో అడుగులు వేశామన్నారు. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నగరం నడిబొడ్డున కేసీఆర్ గారి ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయించిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించలేదని, ముఖ్యమంత్రి, మంత్రులు అంబేద్కర్ విగ్రహానికి దండ వేయకుండా ఆయనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మహనీయుడు విగ్రహం వద్ద లైట్లు కూడా వేయకుండా చీకట్లో మగ్గేలా చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం తీరును ప్రజాస్వామికవాదులంతా తప్పుబట్టిన తర్వాత ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా కేబినెట్ మంత్రులంతా వచ్చి దండవేయడాన్ని హర్షిస్తున్నామని అన్నారు.


జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025

# అడవులపై బుల్డోజర్లు

- తెలంగాణ సర్కారు ప్రకృతి విధ్వంసం
- వన్యప్రాణులకు ప్రాణహాని
- హర్యానా సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

**హర్యానా:** అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉంది ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. హర్యానాలో నిర్వహించిన సభలో మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు.

హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు మోదీ



శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు.

# జగన్‌ను అంతం చేసేందుకు కుట్రలు

- ఈ మేరకు బయటపడ్డ టీడీపీ కుటిల యత్నాలు
- అందులో భాగంగానే ఆయన భద్రతను తగ్గించారు
- కుట్రల్లో భాగంగానే జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడితో మాజీ డీజీపీ ఏబీవీ భేటీ
- ఏబీ వెంకటేశ్వరరావు విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు
- జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడిని కలవడంపై అనుమానాలు
- ఏబీవీ రెచ్చగొట్టే ప్రసంగాలతో సమాజంలో అశాంతిని సృష్టిస్తున్నాడు
- ప్రశ్నించేవారి ఉనికిని లేకుండా చేయడానికే ఏబీవీని ప్రయోగిస్తున్నారు
- వైయస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను అంతం చేసేందుకు టీడీపీ చేస్తున్న కుట్రలు మరోసారి బయటపడ్డాయని వైయస్ఆర్సీపీ సీనియర్ నేత, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఒక పథకం ప్రకారం వైయస్ జగన్‌కు హాని తలపెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో వైయస్ జగన్‌పై హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడితో, తెలుగుదేశం ప్రభుత్వంలో డీజీపీగా పనిచేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా భేటీ అవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి ఉనికిని లేకుండా చేయడానికే ఏబీవీని ప్రయోగిస్తున్నారని మండిపడ్డారు.

ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్‌సీపీని టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం విద్వేషపూరిత రాజకీయాలకు తెరలేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ని అంతం చేయాలన్న కుట్రకు టీడీపీ పథక రచన చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. విశాఖ ఎయిర్‌పోర్టులో 2018 అక్టోబర్ 25న అప్పటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పై శ్రీనివాస్ అనే వ్యక్తి హత్యాయత్నంకు పాల్పడిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఈ ఘటనను అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అవహేళన చేస్తూ మాట్లాడటమే కాకుండా, కేసును నీరుగార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసింది.

ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస్‌ను హత్యాయత్నం జరిగిన సమయంలో ఇంటిలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా వెళ్లి పరామర్శించడం చూస్తుంటే.. గతంలో మిస్ చేసుకున్న అవకాశాన్ని ఈసారి పక్కాగా అమలు చేయాలన్న కుట్ర కనిపిస్తోంది. ఏబీవీ ఆలోచనపై అనుమానాలు ఉన్నాయి. మా అనుమానాలకు బలం చేకూర్చేలా జగన్ పర్యటనల్లో కూటమి సర్కార్ భద్రతను తగ్గించేసింది. గుంటూరు, అనంతపురం పర్యటనల్లో మాజీ ముఖ్యమంత్రికి కనీస భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

### జగన్‌పై హత్యాయత్నం కేసు నిర్వీర్యానికి ఏబీ వెంకటేశ్వరరావు యత్నం

జగన్‌ను అంతం చేయాలనే కుట్రతోనే ఎయిర్‌పోర్ట్‌లో మెడ మీద పదునైన కత్తితో శ్రీనివాస్ దాడి చేశాడని, దీనికోసం పక్కాగా ముందస్తు వ్యూహం ఉందని జగన్‌పై హత్యాయత్నం ఘటనపై ఎన్ఐఏ తన చార్జి






షీట్‌లో పేర్కొంది. ఈ కేసును తప్పుదోవ పట్టించే ప్రణాళిక రూపొందించుకుని తాజాగా ఏబీవీ నిందితుడిని వెళ్లి కలిశాడు. జగన్‌పై తనకున్న వ్యక్తిగత ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాడు.

గతంలో ఏబీవీ ఇంటిలిజెన్స్ చీఫ్‌గా ఉన్న సమయంలో అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి వైయస్సార్సీపీ నాయకుల ఫోన్లను ట్యాప్ చేసి మా పార్టీ ఎమ్మెల్యేల కొనుగోళ్లలో కీలక పాత్ర పోషించాడు. ఈ కార్యక్రమానికి పాల్పడిన కారణంగా వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఆయనకు పోస్టింగ్ ఇవ్వని అంశాన్ని మనసులో పెట్టుకుని ఇప్పుడు పథకం ప్రకారం విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. కులాల సమావేశాలు ఏర్పాటు చేసుకుని జగన్‌పై తనకున్న కోపాన్ని ప్రదర్శించడంతోపాటు ప్రతిపక్ష నేత గురించి తప్పుడు ప్రచారం చేసి విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. యువతలో చెడు ఆలోచనలకు బీజం వేస్తున్నాడు.

### బహిరంగ చర్చకు ఎక్కడికి రమ్మన్నా నేను వస్తాం

రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను చూస్తే నియంత పాలన నడుస్తోందని అర్థమవుతోంది. తమకు నచ్చని వారిని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని ఎలా చంపాలన్న ఆలోచన చేయడానికి మాజీ పోలీస్ అధికారి అయిన ఏబీవీని నియమించుకున్నారు. సుదీర్ఘ కాలంపాటు సివిల్స్ సర్వీస్‌లో పనిచేసిన వ్యక్తి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడటం సమంజసమేనా అని ఆలోచించుకోవాలి. ప్రజలకు మంచి చేసి పేరు సంపాదించుకోవాలనే ఆలోచన చేయకుండా తప్పుడు ఆలోచనలతో ప్రశ్నించే గొంతులను నొక్కాలనుకోవడం అవివేకం.

ఏబీ వెంకటేశ్వరరావుకి ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఇలాంటి తప్పుడు ఆలోచనలు మానుకోవాలి. తనకు ఏదైనా అన్యాయం జరిగిందని భావించి ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి. వైయస్ జగన్ పైన వ్యక్తిగత ద్వేషాన్ని పెంచుకోవడం సరికాదు. తనకు ఏదైనా అనుమానాలుంటే వాటిని నివృత్తి చేయడానికి మేం సిద్ధంగా ఉన్నా. బహిరంగ చర్చకు ఎక్కడికి రమ్మన్నా నేను వస్తాం.

# సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్



- మంత్రి వాసంశెట్టి సుభాష్

**ద్రాక్షారామ, మహానాడు:** కులతత్వం, అంటరానితనాన్ని పారద్రోలి సమానత్వం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణ పరిధిలోని ఎస్బిఐ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో కులతత్వాన్ని అంటరానితనాన్ని పారద్రోలడానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది అన్నారు. గతంలో దళితులు బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకుండా మెడలో డబ్బాలు కట్టే వారిని.. దళితులు వేసిన అడుగులలో ఉన్నత వర్గాలు నడవకూడదు అనే భావనతో వారి వెనక తాటాకులు కట్టే వారిని.. అటువంటి దుర్భర పరిస్థితుల నుంచి ప్రజలందరూ సమానమే అన్న భావన ప్రజలలో తీసుకురావడానికి అంబేద్కర్ మహనీయుడే కారణమన్నారు.

అనంతరం ఆయన రామచంద్రపురం మండలంలోని జగన్నాయకుల పాలెం, ద్రాక్షారామ, కన్నడతోట, కె.గంగవరం, సత్యవాడ, అంజూరు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు రాతలు, తప్పుడు మాటలు...

# దొంగ రాజకీయమే జగన్ జీవితం!

- సాక్షి అంటే వార్త పత్రిక కాదు.. జగన్ కరపత్రిక
- అంబేద్కర్ కంటే జగన్ రెడ్డి ఏమైనా గొప్పవాడా?
- స్వరాజ్ మైదానంలో నిర్మించిన స్మృతివనానికి అంబేద్కర్ పేరును చిన్నది.. జగన్ పేరును తాటికాయంత అక్షరాలతో ఉంది
- అంబేద్కర్ మీద ప్రేమతో స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహాన్ని పెట్టలేదు.. ఒక వర్గంపై కక్ష్యతో ఆ విగ్రహాన్ని కట్టారు
- ఇప్పుడు తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు
- విలేఖర్ల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, మహానాడు:** తప్పుడు రాతలు, తప్పుడు మాటలు, దొంగ రాజకీయమే జగన్ రెడ్డి జీవితమని.. జగన్ రెడ్డిది క్షుద్ర రాజకీయమని.. ఆయన పత్రికవి చెత్త రాతలని.. సాక్షి అంటే వార్త పత్రిక కాదని.. జగన్ రెడ్డికి, ఆయన పార్టీకి అది ఒక కరపత్రిక మాత్రమేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ మీద ప్రేమతో స్వరాజ్ మైదానంలో ఆయన విగ్రహాన్ని పెట్టలేదని.. ఒక వర్గంపై కక్ష్యతో ఆ విగ్రహాన్ని కట్టి నేడు నాటకాలు ఆడుతున్నారన్నారు.

పల్నాడు జిల్లా పశువేముల హరిచంద్ర హత్యను ఏపీలో టీడీపీకి అంటగట్టి తప్పుడు రాతలు రాశారు.. తెలంగాణ ఎడిషన్ లో భూ తగాదాలో అల్లుడి చేతిలో మామ హత్య అంటూ నిజం రాశారు. ఇటువంటి తప్పుడు రాతలు రాసే కరపత్రిక సాక్షిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. చంద్రబాబు కన్స్ట్రక్టర్ అయితే.. జగన్ రెడ్డి పెద్ద డిస్ట్రక్టర్. నేడు దళితులకు మేలు జరుగుతుంటే ఏదోకరకంగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసినా ఆయనలో మార్పు రావడంలేదు. ఇలానే ఉంటే వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి జనం ఆ 11 సీట్లు కూడా ఇవ్వరని రామయ్య హెచ్చరించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే...

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టడం కోసమే పూర్తిగా నిర్మాణం కాని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి దళితుల మనోభావాల్ని దెబ్బతీశారు. హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం రూ.146 కోట్లతో నిర్మిస్తే.. జగన్ రెడ్డి రూ. 400 కోట్లు ఖర్చు చేశారు. 19 ఎకరాల స్వరాజ్య మైదానంలో భారీ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్ధి కలుగుతుందని జగన్ కలలు కన్నాడు. ఈ ప్రాంగణం వైసీపీ హయాంలో సోషల్ వెల్ఫేర్ డిపార్టమెంట్ చేతిలోకి వచ్చాక కొందరు ఆదాయం కోల్పోయారు.

పేదలు బాగుపడడం జగన్ రెడ్డికి ఇష్టం లేదు కాబట్టే వారి పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేశారు. 2014-19 మధ్య కాలంలో అమరావతిలో సువిశాలమైన ప్రదేశంలో పార్కింగ్ సదుపాయాలతో ప్రజలకు అనుకూలంగా ఉండి పర్యాటక ప్రదేశంగా నిర్మించాలనుకున్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చంద్రబాబు ప్రణాళికను రూపొందిస్తే జగన్ రెడ్డి దానిని నిర్వీర్యం చేశారు. సామాజిక, న్యాయ మహాశిల్పం ప్రాంగణాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారు అని ఆయన దత్త పుత్రిక "సాక్షి" లో అడ్డగోలుగా అబద్ధాలు రాయడం సిగ్గుచేటు.

టీడీపీ ప్రభుత్వం అంటే నిర్మాణాలు చేపట్టి పేదలకు జీవనోపాధి కల్పించే ప్రభుత్వం.. వైసీపీ లాగా కూల్చేసి అందినకాడికి దోచుకునే ప్రభుత్వం కాదు. అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ అభివృద్ధి చేసే దిశగా కూటమి



ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కానీ జగన్ రెడ్డికి తప్పుడు వార్తలు రాయిస్తూ.. రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. దళితులంటే జగన్ రెడ్డికి ఇష్టం లేదు కాబట్టే కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టకుండా కుల చిచ్చుకు ప్రయత్నించారు.

టీడీపీ ప్రభుత్వంలో పేద విద్యార్థులు పై చదువులు చదువుకునేలా "అంబేద్కర్ విదేశీ విద్య" పథకాన్ని ఏర్పాటు చేస్తే దానిని కూడా నిర్వీర్యం చేసి పేద ప్రజలను మోసం చేశారు. ఆ పథకానికి జగన్ రెడ్డి పేరును పెట్టుకొని అంబేద్కర్ ను అవమానించాడు. అంతేకాకుండా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పొరేషన్ రుణాలు, భూమి కొనుగోలు పథకం, బుక్ బ్యాంక్ స్కీం, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, కులాంతర వివాహాల ప్రోత్సాహం వంటి సుమారు 29 పథకాలు జగన్ రద్దు చేసి దళితులకు ద్రోహం చేశాడు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 33 వేల కోట్లు దారి మళ్లించిన ఘనుడు జగన్. గత 5 ఏళ్ల వైసీపీ పాలనంతా దళితులకు అడుగడుగునా అవమానాలు, అన్యాయాలు, కన్నీళ్లే. డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఒక్కొక్క గాథ వర్ణనాతీతం. దళితులపై అక్రమ అరెస్టులు మొదలు దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు మారణకాండలు ఇలా జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించింది.

వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై 56,981 దాడులు జరిగాయి. 2014-19తో పోల్చితే వైసీపీ హయాంలో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగాయి. వైసీపీ 5 ఏళ్ల పాలనతో విసిగి వేసారిన దళితులు, బలహీన వర్గాలు గత ఎన్నికల్లో వైసీపీని మళ్లీ కోలుకోలేని విధంగా చావు దెబ్బకొట్టి కూటమికి పట్టం కట్టారు. నేడు కూటమి ప్రభుత్వంలో దళితులు తలెత్తుకుని ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.

దళితులకు కూటమి పాలన ఒక స్వర్ణయుగం అన్న చందంగా ఈ 5 ఏళ్లలో దళితుల్ని అభివృద్ధి చేసి అంబేద్కర్ కన్న కలల్ని నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోంది.



పార్లమెంట్ హౌస్‌లోని ప్రేరణ స్థల్ వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ.



గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామం లో భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన అమరావతి రూపశిల్పి నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హెలిప్యాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగు విద్యార్థి జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ.



GOA LIQUOR (22752 NIPS) CASE DETECTED BY ANANTHAPUR-DIST ON 09-12-2024






ODISHA -ANDHRA PRADESH INTER STATE BORDER RAID ON 07-04-2025 : PVP MANYAM DISTRICT



# అక్రమ మద్యం దందాపై ముఖేష్‌కుమార్ మీనా ఉక్కుపాదం

- ఆపరేషన్‌లో కమిషనర్ నిషాంత్ కుమార్ కీలక పాత్ర
- ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులు
- ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన




సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది. సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా స్పష్టమైన ఆదేశాలతో ఈ దాడులు చేపట్టబడ్డాయి. మీనా మార్గనిర్దేశనలో ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ నేతృత్వంలో రాష్ట్రం నుంచి 228 మంది, పొరుగు రాష్ట్రాల నుంచి 153 మంది ၁ మొత్తం 381 మంది అధికారులు ఈ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. మొత్తం 56,200 లీటర్ల బెల్లం ఊట, 2,070 లీటర్ల నాటు సారా, 25 కిలోల అమోనియా స్వాధీనం చేసుకున్నారు. 50 మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసం చేయడం జరిగింది. మొత్తం 28 కేసులు నమోదయ్యాయి.

శ్రీకాకుళం జిల్లాలో, ఏప్రిల్ 11న జరిగిన దాడుల్లో నరసన్నపేట, ఇచ్ఛాపురం, పాలసా తదితర స్టేషన్ల నుంచి 52 మంది ఎక్సైజ్ అధికారులు, ఒడిశాలోని చికుడి, జార్దా ప్రాంతాల నుంచి 80 మంది అధికారులు పాల్గొన్నారు. పోట్కాసింగ్, బుడజోలా, గోంగాపూర్ లాంటి మద్యం ఉత్పత్తి హాట్‌స్పాట్లపై దాడులు జరిపారు. 26,500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడంతోపాటు, 1,750 లీటర్ల ఐడి మద్యం, 100 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 12 కేసులు నమోదయ్యాయి.

పార్వతీపురం మన్యం జిల్లాలో, ఏప్రిల్ 7, 8 తేదీలలో జరిగిన సంయుక్త దాడుల్లో పార్వతీపురం, కురుపాం, సాలూరు తదితర స్టేషన్ల నుంచి 71 మంది ఎక్సైజ్ సిబ్బంది, ఒడిశాలోని కొరాపుట్ జిల్లా నుంచి 15 మంది అధికారులు పాల్గొన్నారు. ఎగువ బోతడపల్లి, జయకోట, కుత్రుబంకిడి ప్రాంతాల్లో దాడులు జరిపి, 22,900 లీటర్ల పైగా బెల్లం ఊట ధ్వంసం చేశారు. 260 లీటర్ల ఐడి మద్యం, 15 కిలోల అమోనియా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో, ఏప్రిల్ 3న తెలంగాణ సరిహద్దు వెంబడి గుండువారి గూడెం, పిచ్చుకులపాడు ప్రాంతాల్లో రెండు విడతల్లో దాడులు జరిగాయి. ఆంధ్ర, తెలంగాణ నుంచి వచ్చిన 120 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. 25,300 లీటర్ల బెల్లం ఊట, 260 లీటర్ల ఐడి మద్యం, 120 కిలోల బెల్లం, 10 కిలోల అమోనియా స్వాధీనం చేశారు. గత డిసెంబర్ 24న వలువ, కెరడ ప్రాంతాల్లో కూడా 11,200 లీటర్ల బెల్లం ఊట, 200 లీటర్ల ఐడి మద్యం ధ్వంసం చేశారు. మొత్తం 3 కేసులు నమోదయ్యాయి.

చిత్తూరు జిల్లాలో, తమిళనాడు అధికారులతో కలిసి ఏప్రిల్ 5న రామకుప్పం మండలంలోని దేవరాజకుప్పం, కొర్నాలతండ ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఇక్కడ మద్యం తయారీకి సిద్ధం చేసిన 50 బ్రేవింగ్ యూనిట్స్ ను ధ్వంసం చేయడం జరిగింది. 2 కేసులు నమోదు అయ్యాయి.

అనంతపురం జిల్లాలో, ఏప్రిల్ 12న గూటి, కళ్యాణదుర్గం, బీకే సముద్రం స్టేషన్ పరిధిలో కర్ణాటక సరిహద్దు వెంట దాడులు జరిపారు. అనంతపురం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఈ ఎస్ టి ఎఫ్, గూటి, బీకే సముద్రం, కళ్యాణదుర్గం స్టేషన్ల సిబ్బంది పాల్గొన్న ఈ దాడుల్లో 950 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 6 లీటర్ల ఐడి మద్యం స్వాధీనం చేసుకున్నారు. 6 మందిని నిందితులుగా గుర్తించారు.

ఏప్రిల్ 13న అనంతపురం , శ్రీ సత్యసాయి జిల్లాల్లో గుంటకల్, కళ్యాణదుర్గం, కదిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు జరిగాయి. మొత్తం 5 కేసులు నమోదు కాగా, 745 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి, 26 లీటర్ల ఐడి మద్యం స్వాధీనం చేసుకుని 6 మందిని అరెస్టు చేశారు.

ఈ మొత్తం ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడంలో కమిషనర్ నిషాంత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వం, అన్ని రాష్ట్రాల అధికారులతో చేపట్టిన సమన్వయం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందిన అక్రమ మద్యం దందాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

"నవోదయం 2.0లో భాగంగా ఈ చర్యలు నిరంతరం కొనసాగుతాయి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చట్టబద్ధ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇది అత్యంత అవసరం," అని తెలిపారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రం అంతటా అక్రమ మద్యం నిర్మూలనకు గట్టి పునాది పడినట్లైంది. సరిహద్దు పోలీసు, ఎక్సైజ్ విభాగాల మధ్య సమన్వయంతో ఈ తరహా చర్యలు కొనసాగించేందుకు శాఖ కట్టుబడి ఉంది.

డిజిటల్ న్యూస్ పేపర్
మంగళవారం 15, ఏప్రిల్ 2025
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 ||




# కృష్ణా జలాలపై హక్కుల కోసం న్యాయవాదులను నియమించండి



**అమరావతి:** కృష్ణా జలాలపై హక్కుల కోసం సమర్థులైన న్యాయవాదులను నియమించాలని ఏపీ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి.లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచించారు. గత పాలకులు ఈ విషయంపై నిర్లక్ష్యం వహించారని, ఇప్పుడు కృష్ణాజలాలపై హక్కులు కాపాడే బాధ్యత కూటమిపైనే ఉందన్నారు. ఆ మేరకు ఆయన సీఎంకు ఒక బహిరంగలేఖ రాశారు. ఆ లేఖ పూర్తి పాఠమిది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్
గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి,

నమస్తే! కృష్ణా జలాల హక్కుల సమస్య ప్రమాదకరంగా పరిణమించింది. ఒకవైపున కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ – 2/ బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య (అసంబద్ధమైన) విచారణ జరుగుతున్నది. మరొక వైపు ఇదే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ – 2 / బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013లో ఇచ్చిన తీర్పుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ తో సహా పలు వ్యాజ్యాలపై సుప్రీంకోర్టులో విచారణలు జరుగుతున్నాయి. బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పులు అత్యంత కీలకమైనవిగా పరిణమించబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులు వాటిపై ఆధారపడి ఉన్నాయన్న విషయం మీకు విధితమే.

కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయ సంకల్పంతో న్యాయ పోరాటం చేస్తున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం మరింత పట్టుదలతో పోరాడుతున్నది. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ మరియు సుప్రీం కోర్టు ముందు తెలంగాణ రాష్ట్రం పక్షాన బలంగా వాదనలు వినిపించడానికి ఐదారు మంది న్యాయవాదులతో కూడిన బృందాన్ని 2024 నవంబరులోనే ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాథ్ దాస్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం జలవనరుల శాఖ సలహాదారుగా నియమించుకున్నది. ముఖ్యమంత్రి, జలవనరుల శాఖా మంత్రి మరియు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి, ట్రిబ్యునల్ మరియు సుప్రీం కోర్టు విచారణల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అలసత్వం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులు పట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రత్యేక న్యాయవాదుల బృందాన్ని కూడా నియమించలేదు. ట్రిబ్యునల్ మరియు సుప్రీం కోర్టుల్లో ఆంధ్రప్రదేశ్ పక్షాన జలవనరులకు సంబంధించిన వ్యాజ్యాలలో వాదనలు వినిపించే న్యాయవాదులకు, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మధ్య సమర్థవంతంగా సమన్వయంచేస్తూ, పటిష్టమైన వాదనలు వినిపించడానికి అవసరమైన సమాచారాన్ని అందించే వ్యవస్థను తక్షణం ఏర్పాటు చేసుకోకపోతే జరిగే నష్టాన్ని ఊహించడం చాలా కష్టం.

ఈ పూర్వరంగంలో 2025 జూలై 31 వరకు పదవీకాలం ఉన్న బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణను వేగవంతంగా కొనసాగిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం తన వాదనలను ట్రిబ్యునల్ ముందు వినిపించింది. తదుపరి విచారణ ఈ నెల 16 &17 తేదీలలో ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, సమర్థులైన న్యాయవాదుల బృందాన్ని నియమించి, కృష్ణా జలాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హక్కులను పరిరక్షించడానికి యుద్ధప్రతిపాదికన కార్యాచరణకు పూనుకోవాలని కోరుతున్నా.

**- టి. లక్ష్మీనారాయణ**


**ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక**
**విజయవాడ,**
**మొబైల్: 9490952221**


# మండు వేసవిలో పన్నీటి జల్లులా..
# డా.మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానం

**హైదరాబాద్:** మండు వేసవిలో పన్నీటి జల్లులా భాగ్యనగరంలో డా మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానం అద్భుతంగా సాగింది..12,13,14 తేదీల్లో మూడురోజులపాటు 108మంది ప్రాశ్నికులు సంధించిన సమస్య, దత్తపది,వర్ణన, న్యస్తాక్షరి, నిషిద్ధాక్షరి , ఆశువు అంశాల ప్రశ్నలకు అవధాని ధీటుగా ,హృద్యంగా పద్యాలను అప్పజెప్పి శతావధానాన్ని అద్వితీయంగా నిర్వహించారు .



సోమవారం ఉదయం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అందించిన తర్వాత చివరగా మిగిలిన వర్ణన, న్యస్తాక్షరి,ఆశువు అంశాల పూరణలు అవధాని పూర్తి చేశారు..మధ్యాహ్నం సరిగ్గా మూడుగంటలకు ధారణ సభ మొదలయింది..అవధాని 75పద్యాలను ధారణ చేసి సాహితీ రసజ్ఞులను అబ్బురపరచి ఆనందింప జేశారు. ఈ ధారణా సభకు సాహితీ వేత్త డా.మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి అధ్యక్షత వహించారు..

**కన్నుల పండువగా పట్వర్ధన్ శతావధాన విజయోత్సవం..**

శతావధాని డా.మారేపల్లి వెంకట రమణ పట్వర్ధన్ 6వ శతావధాన ధారణ అద్భుతంగా పూర్తి కాగానే విజయోత్సవ సభ నేత్రపర్వంగా సాగింది..ఎంతో రసరమ్యంగా పద్యాలు చెప్పి అద్భుతంగా శతావధానం పూర్తిచేసిన పట్వర్ధన్ ను కవులు,పండితులు ,అతిథులు ప్రశంసించారు . ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి ఉప.దుర్గాప్రసాదరావు, స భాధ్యక్షులుగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి వ్యవహరించగా విశిష్ట అతిథులుగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ,తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, బీజేపీ నాయకురాలు కొత్తూరు గీతా మూర్తి, ఆచార్య కోట్ల హనుమంతా రావు,వనం జ్వాలా నరసింహారావు పాల్గొన్నారు.

శతావధాని పట్వర్ధన్ ను దుశ్శాలువా, గజమాల,పట్టు వస్త్రాలు, జ్ఞాపికతో పారితోషికం తో ఘనంగా సన్మానించారు. "శతావధాన ద్యుమణి" బిరుదుతో ఆహూతుల హర్షధ్వానాల మధ్య బిరుదు పత్రంతో సన్మానించారు.అవధాన చరిత్రలో అపురూపంగా నిలిచిపోయే ఈ మూడురోజుల పట్వర్ధన్ శతావధాన విజయవంతానికి నిర్వాహకులు అవిశ్రాంతంగా కృషి చేశారు.

అవధాన నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు డా.కేవీ రమణాచారి, అధ్యక్షులు నారుమంచి వేంకట అనంత కృష్ణ కార్యదర్శి మరుమాముల దత్తాత్రేయ శర్మ,ఉపాధ్యక్షులు ఆముదాల మురళి,ప్రచార కార్యదర్శి మారుమాముల వెంకటరమణ శర్మ,కోశాధికారి కేవీఎన్ ఆచార్య,సభ్యులు భీం సేన్ మూర్తి, అపుసుల భానుప్రకాష్,దుగ్గిరాల వాసుదేవరావు, ఓం ప్రకాష్,లక్ష్మీ మానస, మంచినీళ్ల సర్వసతి రామశర్మ, స్వాతి ప్రసాదం, అరవల్లి శ్రీదేవి శతావధానం అద్భుత నిర్వహణకు కృషి చేశారు.

**అంబేద్కర్‌కు పద్య నీరాజనం ..కవుల ఘన నివాళి**

రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంత్యుత్సవం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పద్యనీరాజనంతో సారస్వతంగా వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం 9 గంటలకు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వందలాది పద్యకవులు, అవధానుల సమక్షంలో హృద్యంగా సాగింది. మూడు రోజులుగా విశ్వవిద్యాలయంలో శతావధాని డా.మారేపల్లి పట్వర్ధన్ శతావధానం జరుగుతున్న సందర్భంలో ఇవాళ అవధాని, పృచ్ఛకులు అతిథులందరూ అంబేద్కర్ జయంతి సందర్భంగా పద్యనీరాజనంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, శతావధాని పట్వర్ధన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వర్ణం, వర్గం, లింగం వివక్ష లేకుండా ఆత్మ గౌరవం, సమానత్వం అన్నిరంగాల్లో వ్యాపించేలా ప్రతిఒక్కరూ పాటుపడ డమే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి మనం అందించవలసిన నిజమైన నివాళి అని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు పిలుపు నిచ్చారు. శతావధాని పట్వర్ధన్ రమణీయ భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వభారతిలోని పను వీధికెగెడి జాతికి అస్తిత్వకే తనంగా పద్యరూపంలో అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది కవులు, పండితులు పాల్గొని అంబేద్కర్ ఘనతను పద్యాలతో శ్లాఘించారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం

- **భూభారతి చట్టం ఆవిష్కరణ సభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం– ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్థప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామ పరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అవహేస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం.

2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో ముగిసిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్ల వర్ధిల్లుతుంది. ఈ చట్టాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని , భవిష్యతులకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్ 2 తేదీ నాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం. మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్థాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది.

చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

# సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా భూ భారతి చట్టం

- **భూమి అంటే ఆత్మగౌరవం**
- **భూమికి మనిషికి విడదీయరాని సంబంధం**
- **అవగాహన కల్పించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**
- **శిల్పారామంలో జరిగిన భూ భారతి చట్టం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో భూ భారతి 2025 చట్టాన్ని ప్రారంభించిన ఈరోజు చాలా చారిత్రాత్మకం. సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారు చేసినది భూ భారత్ 2025 చట్టం అని ప్రకటించడానికి నాకు చాలా గర్వంగా, సంతోషంగా ఉంది

భూమికి మనిషికి విడదీయరాని సంబంధం ఉంది. అనేక పోరాటాల ద్వారా భూమిపై సాధించుకున్న హక్కులను, ఆ హక్కులు కాలరాయకుండ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకులపైన ఉంది దురదృష్టం



ఏమిటంటే...ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భూమితో పెన వేసుకున్నటువంటి ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ, గత పాలకులు తీసుకువచ్చినదే ధరణి చట్టం

గత పది సంవత్సరాలు శాసనసభలో ఎమ్మెల్యేగా ఉన్న నేను ధరణిపై చర్చ వచ్చిన ప్రతి సందర్భంగా చెప్పాను. ధరణి అనేది రైతుల పాలిట శాపంగా మారింది. కొంత మంది పెత్తందారుల కాళ్ల వద్ద రైతుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉందని ఎంత మొత్తుకున్నా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన 24 లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కులను గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి కాలరాసింది. 2023 మార్చి 16న ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నేను చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అనేక మంది రైతులు నా వద్దకు వచ్చి టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి మా భూములపై మాకు హక్కులను లేకుండా చేసిందని, మా వద్ద పాత పాస్ పుస్తకాలు ఉన్న కొత్తవి ఇవ్వడం లేదని చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

పాదయాత్ర సందర్భంగా ఆరోజునే రైతులకు హామీ ఇచ్చాను. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది.

ఈనాటి ముఖ్యమంత్రి ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా రాష్ట్రంలో అనేక బహిరంగ సభలు నిర్వహించి కేంద్ర నాయకత్వాన్ని తీసుకువచ్చి, ధరణి నీ బంగాళాఖాతంలో కలిపేస్తామని, ప్రజలకు మేలు చేసే చట్టాన్ని తీసుకొస్తామని ప్రకటించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం. రైతులకు చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణిని మార్చడానికి అనేక రకమైన చర్చలు పెట్టి, రైతులందరికీ మేలు చేసేటువంటి భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి బిల్లును అసెంబ్లీలో పెట్టి రైతులకు హక్కులు కల్పిస్తూ ఈ చట్టాన్ని ఈరోజు తెలంగాణ రైతులకు అంకితం చేస్తున్నాం

భూమి అంటే ఆత్మగౌరవం. నమ్మకం భవిష్యత్తులో ఏ ఇబ్బంది వచ్చినా, ఎటువంటి కష్టం వచ్చినా కాపాడుతుందనే నమ్మకంతో రైతులను ముందుకు నడిపిస్తుంది. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చిన తర్వాత హైదరాబాద్ శివారులో భూమిపై హక్కులు కోల్పోయిన ఓ రైతు వినిపించే పోసారి తహసీల్దారుపై పెట్రోల్ పోసి, తనపై కూడా పెట్రోల్ పోసుకొని ప్రాణాలు తీసుకునే విధంగా దుర్మార్గమైన ధరణిని తెచ్చారు.

ఆరోజు సీఎల్పీ లీడర్ గా చాలా స్పష్టంగా చెప్పాను. ఆ రైతు ఎమ్మార్వో పై పెట్రోల్ పోయలేదు. ఆనాటి ప్రభుత్వం మీద దాడి చేశాడని చెప్పినప్పటికీ ఆనాడు ఉన్న దుర్మార్గమైన పాలకులు పట్టించుకోలేదు. ఇవన్నీ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతుల హక్కులను కల్పిస్తూ మేలు చేయాలని తీసుకొచ్చిందే భూ భారతి చట్టం. కలెక్టర్ల నుంచి కింది స్థాయి రెవెన్యూ అధికారుల వరకు ప్రజలకు ఈ చట్టం పట్ల విస్తృత అవగాహన కల్పించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి.

ప్రజా ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టం మా కోసమే అన్న నమ్మకాన్ని ప్రజల్లో అధికారులు కల్పించాలి. గత పాలకులు 10 సంవత్సరాలు అసైన్డ్ కమిటీలు నియమించ పెట్టలేదు. ఒక గజాన్ని కూడా పంచలేదు. భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ కమిటీలను పునరుద్ధరణ చేసి అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హత కలిగిన పేదవారికి ప్రజా ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేస్తుంది

దేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాటాలు జరుగగా తెలంగాణలో భూమికోసం పోరాటాలు జరిగాయి. దున్నేవాడికే భూమి కావాలని పోరాటం జరిగింది. ఆ పోరాట ఫలితంగా వచ్చింది టెనెన్సీ చట్టం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణారావు ప్రభుత్వం టెనెన్సీ చట్టం తీసుకొచ్చి దున్నేవాడికే భూమి కావాలని పోరాడిన రైతులకు పట్టాలు ఇచ్చి, ఆనాటి పోరాటాలకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## భూభారతి' ద్వారా వచ్చిన కొత్త మార్పులు ఇవే!

చట్టం- ఇదివరకు ఉన్న 1936, 1948, 1971, 2020 చట్టాల్లో ఉన్న లోటుపాట్లను దిద్దారు. రూల్స్ -1971లో వచ్చిన చట్టానికి 1989లో రూల్స్ వచ్చాయి, 2020లో వచ్చిన చట్టానికి రూల్స్ నోటిఫై కాలేదు. 2025 జనవరి 4న భూభారతి నోటిఫై చేసిన తర్వాత మూడున్నర నెల్లో రూల్స్ నోటిఫై చేయనున్నారు. పరిపాలనలో మెరుగుదల-10,954 గ్రామ పాలన ఆఫీసర్ల పోస్టులు మంజూరు, ప్రతీ అధికారికి విధులు, బాధ్యతలు పొందుపరచడం జరిగింది.

# వక్ఫ్ సవరణ బిల్లు.. సంతోషం.. సంతోషం..సంతోషం!

స్వతంత్ర భారతదేశంలో ఒక అత్యుత్తమైన మేలు జరిగింది! పార్లమెంట్ ఏర్పడిన తరువాత ఆ పార్లమెంట్ నుంచి దేశానికి పెనుభారం జరిగింది!!

వక్ఫ్ సవరణ బిల్ పార్లమెంట్ లో నెరవేరింది!!!

గత వెయ్యేళ్లలో భారతంలో ఈ స్థాయిలో 'మట్టికి మహోపకారం' జరగడం ఇదే ప్రథమం.

చొరబడ్డ విదేశీ మతం శతాబ్దుల తరబడి స్వదేశాన్ని తింటూనే ఉంది! విధ్వంసక విదేశీ మతం ఈ దేశంలోని పెద్ద శాతం ప్రజను బాధిస్తూనే, వేధిస్తూనే ఉంది.

దేశాన్ని, దేశంలోని పెద్దశాతం ప్రజ అయిన హిందువుల్ని దక్కించుకునే, నిలబెట్టుకునే ప్రయత్నంలో ఒక పెనువిజయంగా వక్ఫ్ సవరణ బిల్ దేశ పార్లమెంట్ ఆమోదాన్ని పొందింది.

**సంతోషం.. సంతోషం.. సంతోషం**

ఇది దేశ పార్లమెంట్ చట్టం. దీన్ని ఆమోదించని, అంగీకరించని, ఆస్వాదించని దుష్ట శక్తులు దేశ ద్రోహులే! దేశ పార్లమెంట్ ను గౌరవించని నీచ శక్తులు దేశ ద్రోహులే!! దేశంలోని ప్రతి పౌరుడూ దేశ చట్టానికి బద్ధుడవ్వాలి. కాదంటే దేశ పౌరసత్వాన్ని వదులు కోవాల్సిందే.

బ్రిటీష్ కాలంలో దేశ ప్రగతిని, సౌభాగ్యాన్ని, హిందువుల భద్రతను దెబ్బతీసే కుట్రగా రూపొందిన వక్ఫ్, కాంగ్రెస్ పాలనలో హిందువులకు పెనుహానిగా బలపడిన వక్ఫ్ ఇదిగో ఇప్పటికి పార్లమెంట్ ద్వారా నిర్వీర్యమైంది! అందువల్ల దేశానికి, హిందువులకు ఉపశమనం కలిగింది. ఈ చారిత్రిక ఘట్టాన్ని సాకారం చేసిన దేశ ప్రధాని నరేంద్ర



మోదీ, గృహమంత్రి అమిత్ షా ఇద్దరికీ కృతజ్ఞతలు! కృతజ్ఞతలు! కృతజ్ఞత. దేశ ప్రజలందరూ ఈ ఇద్దరికీ కృతజ్ఞత తెలియజేస్తూనే ఉండాలి.

నరేంద్ర మోదీ, అమిత్ షా ఈ ఇరువురి దక్షత, నేర్పు, మేధ, కార్యశీలత వీటివల్లే ఈ మంగళకర పరిణామం సాకారమైంది. ఈ బిల్లుకు అనుకూలంగా వ్యవహరించిన తెలుగుదేశం పార్టీకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడుకు కూడా దేశ ప్రజ ధన్యవాదం తెలపాలి. దేశంలో హిందూ-ఓటు ఏకీకృతం అవడం వల్ల గెలిచిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఇవాళ హిందువుల ప్రయోజ నార్థం, దేశ రక్షణార్థం ఈ చారిత్రిక ఘట్టంలో సరైన, బాధ్యతాయుతమైన పాత్ర పోషించారు. అందుకు ఆయనకు అభినందనలు. ఈ బిల్ ను సమర్థిస్తున్న ప్రతి ప్రజాప్రతినిధికీ ధన్యవాదం.


ఈ దేశంలోని పెద్దశాతం ప్రజలు హిందువులు. ప్రజాస్వామ్య ప్రమాణాల ప్రకారంగా హిందువుల అభీష్టమే ఆచరణలోనూ, అమలులోనూ ఉండాలి. హిందువులకు వ్యతిరేకమైన ఏదీ దేశానికి అక్కర్లేదు, పనికిరాదు!

'విదేశీ మత సంతుష్టీకరణ' ఇది కొందరు రాజకీయ నాయకుల నపుంసకత్వం. మనదేశానికి నపుంసక రాజకీయాలు వద్దొద్దు. దమ్మున్న రాజకీయ నాయకులే కావాలి. ఇకపై దేశానికి హిందూ సంతుష్టీకరణ మాత్రమే కావాలి. హిందూ సంతుష్టీకరణతో సరైన, ఉన్నతమైన రాజకీయం, దేశ అవసరాలను తీర్చగలిగే రాజకీయం ఇకపై దేశంలో రాణించాలి.

దేశానికి అత్యవసరమైన ఈ బిల్లుకు వ్యతిరేకంగా కొందరు పార్లమెంట్ సభ్యులు ఓటు వేశారు. దారుణం ఇది అతి దారుణం. ప్రజా ప్రతినిధులై కూడా పెద్దశాతం ప్రజలైన హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరించిన వాళ్లకు శిక్ష ఏమిటి? హిందువులారా ఆలోచించండి! సరిగ్గా కదలండి దేశ ద్రోహులను తప్పకుండా శిక్షించండి. ప్రజలారా విదేశీ మతోన్మాదాన్ని నిర్మూలించండి.

దేశ అభివృద్ధికి, దేశ సార్వభౌమత్వానికి, దేశ భద్రతకు, హిందువుల సంక్షేమానికి వక్ఫ్ సవరణ బిల్ నెరవేరడం అన్నది కీలకం. ఇలాంటివి ఇంకొన్ని జరగాల్సి ఉన్నాయి. కాలక్రమంలో ఒకటొకటిగా మనకు జరగాల్సిన మేళ్లు జరిగి తీరాలి. అందుకు విదేశీ మత శక్తులు, మాఫియాలు, కమ్యూనిస్టులు, హింసా వాదులు, మేధావులు, హిందూ ద్రోహులు కాదు, కాదు, కాదు బీ.జే.పీ. ఆప్తే ఆర్.ఎస్.ఎస్. మాత్రమే కావాలి.

హిందువులారా భారతదేశం మనదని భారతదేశాన్ని నిలబెట్టుకుందాం. హిందువులారా ఏకీకృతమౌదాం రా రండి. భారతదేశం సదా, శతధా, సర్వదా, సర్వథా విలసిల్లుతుందాలి.




**-రోచిష్మాన్**
**9444012279**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025


## యూనివర్సిటీ కోర్సుగా అవధాన విద్య

◆ తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు

హైదరాబాద్: తెలుగువారికే సొంతమైన అవధాన విద్యను మరింత ప్రాచుర్యంలోకి తేవటానికి యూనివర్సిటీ కోర్సుగా గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా పేజీ డిప్లమా ప్రవేశపెట్టనుందని వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు ప్రకటించారు.. ఇందకోసం అవధాన విద్య వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్న అవధాన విద్యాపరిషత్ తో తెలుగు విశ్వవిద్యాలయం ఒక ఒప్పందం(ఎం వో యూ) కుదుర్చుకుందని ఆచార్య నిత్యానంద రావు తెలిపారు..అవధాన విద్యాపరిషత్ అధ్యక్షులు మారుమాముల దత్తాత్రేయ శర్మ,తెలుగు విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకున్నారు...శతావధాని డా.మారేపల్లి వెంకట రమణ పట్వర్ధన్



5వ శతావధానం విజయోత్సవంలో ఈ పరస్పర ఒప్పందం జరిగింది.



## అమర్నాథ్ యాత్ర-2025కి రిజిస్ట్రేషన్ ప్రారంభం

ఉత్తరాఖండ్: జూలై 3 నుంచి ఆగష్టు 9 వరకు జరిగే అమర్నాథ్ యాత్ర-2025 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ యాత్రకు వెళ్లాలనుకునేవారు కచ్చితంగా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
https://jksasb.nic.in/ సైట్లో పాస్పోర్ట్ సైజ్ ఫొటో, హెల్త్ సర్టిఫికెట్, ఓటీపీ సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి గ్రూప్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకునే వెసులుబాటు కూడా ఉంది.

## రాజీవ్ యువ వికాస పథకం ద్వారా డైరీ, కూరగాయలు, ఫ్లవర్స్ సాగు బెస్ట్

◆ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

హైదరాబాద్: రాజీవ్ యువ వికాశ పథకం ద్వారా కుటీరా పరిశ్రమలు, పాల ఉత్పత్తి కోసం డైరీ, కూరగాయల పెంపకం, ఫ్లోరీ కల్చర్ వంటి వ్యాపారాలు చేయడం వల్ల యువతకు ఎంతో ఉపయోగం అని, తద్వారా ఆర్థిక లాభాలు ఉంటాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ రైతుల




మహోత్సవం - రైతు మేళా ముగింపు కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. మహానగరం హైదరాబాద్ కు ప్రతి రోజుకు ఒక లక్ష లీటర్ల పాల సరఫరా కొరత ఉందని, పాల డైరీ తో లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. కూరగాయలు కొరత, ఫ్లవర్స్ కొరత హైదరాబాద్ కు తీవ్రంగా ఉన్నాయని, వాటి సరఫరాపై యువత దృష్టిని సారిస్తే ఆర్థిక స్థోమత పెరుగుతుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.
ప్రతి రోజు ఇతర రాష్ట్రాల నుంచి ఇవన్నీ హైదరాబాద్ కు సరఫరా అవుతున్నాయని అన్నారు. రాజీవ్ యువ వికాశ పథకం ద్వారా యువత ప్రభుత్వం అందించే సబ్సిడీని ఈ వ్యాపారాల లాభాలు సాధించ వచ్చని చిన్నారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రాజీ రెడ్డి, అగ్రికల్చర్ హార్టికల్చర్ సొసైటీ కార్యదర్శి జీ వీ రంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భార్య అనుమతి లేకుండా దత్తత చెల్లదు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: భార్య అనుమతి లేకుండా తీసుకునే దత్తత చెల్లుబాటు కాదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఉత్తరప్రదేశ్లోని ఓ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. కుమార్తెలకు వారసత్వం దక్కకూడదన్న దురుద్దేశంతో చేసుకున్న దత్తత దస్తావేజుల్లో భార్య సంతకం కూడా తప్పనిసరిగా ఉండాలని కోర్టు సూచించింది.

## ఇంటర్ టాపర్‌కి మంత్రి సుభాష్ అభినందనలు

◆ రూ.10 వేలు, వాచ్ బహుకరణ

రామచంద్రపురం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అన్నిట్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన చల్లా వెంకటేష్ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి 982/1000 మార్కులు సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కుయ్యేరు



గ్రామానికి చెందిన చల్లా వెంకటేష్ కు రూ.10 వేలు ఆర్థిక సహాయంతో పాటు, ఖరీదైన వాచ్ బహుమతిగా అందజేసి ప్రోత్సహించారు.
ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి సౌకర్యాలు కూటమి ప్రభుత్వం సమకూర్చిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆశీస్సులు అందజేశారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో మంత్రి సుభాష్ తీసుకుంటున్న చొరవను కూటమి నాయకులు, ప్రజలు కొని ఆడుతున్నారు.

# భూ భారతిపై క్షేత్ర స్థాయిలో అవగాహన

◆ ప్రతి మండల సదస్సుకు కలెక్టర్లు హాజరుకావాలి
◆ ఇందిరమ్మ ఇళ్ల జాబితాకు ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం ఉండాలి...
◆ వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలి..
◆ జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్: రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలన్నారు.

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో(ఎంసీహెచ్ఆర్డీ) సోమవారం నిర్వహించిన సమావేశంలో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగు నీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం అన్నారు. గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని.. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని... అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని సీఎం తెలిపారు.

భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరువుతారని సీఎం తెలిపారు.

### ప్రతి నియోజకవర్గానికో ప్రత్యేకాధికారి నియామకం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు.

గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సీఎం సూచించారు. ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపాలని.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించాకే ఇళ్ల జాబితా ఖరారవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.. ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికిప్రత్యేక అధికారిని నియమిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.

ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని సీఎం తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాకు నియమించిన సీనియర్ అధి కారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల కలెక్టర్లతో పర్యవేక్షణ చేయాలని సీఎం సూచించారు. ఇళ్ల మంజూరులో ఏ దశలోనూ ఎవరూ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గొద్దని, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే మండల స్థాయి కమిటీ, ప్రత్యేకాధికారిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లు కేటాయించినందున జనాభా ప్రాతిపదికన, ఆయా గ్రామాలకు ఇళ్ల కేటాయింపు ఉండాలని, ఈ విషయంలో హేతుబద్ధత పాటించాలని సీఎం సూచించారు. నిర్దేశిత సమయం ఆధారంగా ఇళ్ల నిర్మాణాలు సాగించాలని, ఇందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం ఆదేశించారు.

### ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు

వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. తాగు నీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. కలెక్టర్లు సైతం డ్యాష్ బోర్డు ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీటి వనరులు, సరఫరాపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే ఎలా పరిష్కరించాలనే దానిపై ప్రత్యామ్నాయ ప్రణాళిక ఉండాలని సీఎం అన్నారు. పలు గ్రామాలకు తాగు నీటి సరఫరా పైపులైను వ్యవస్థ లేదని, పలు ఇళ్లకు నల్లాలు లేవని.. ఆయా ప్రాంతాల్లోనూ తాగు నీటి సమస్య రాకుండా చూడాలని సీఎం అన్నారు.

కోయగూడేలు, చెంచు పెంటలు, ఇతర గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. తాగు నీటి సరఫరా పైపులైన్లు, మోటార్ల మరమ్మతులు, బోర్ల రిపేర్లకు సంబంధించి కలెక్టర్లకు ఇప్పటికే నిధులు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరా మోటార్లు కాలిపోయినప్పుడు, లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడుకలెక్టర్లు వెంటనే సీఎస్‌కు సమాచారం అందజేయాలని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, షబ్బీర్ అలీ, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ అరాచకత్వం

◆ రాష్ట్రంపై విషం కక్కుతున్నారు
◆ సామాజిక పరివర్తన కాంగ్రెస్ సిద్ధాంతం
◆ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడం బి.ఆర్.ఎస్, బిజెపి వల్ల కాదు
◆ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్లను ప్రారంభిస్తాం నీళ్లు ఇస్తాం
◆ మంచిర్యాల బహిరంగసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మంచిర్యాల: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, బిసి కుల గణన, ఎస్సీ వర్గీకరణతో దళితులు, బీసీలు, గిరిజనులు లాభపడడం ఇష్టం లేని, రాష్ట్రంలో ఆర్థిక సామాజిక విధ్వంసం సృష్టించిన పెద్దలు, బీఆర్ఎస్, బిజెపి పక్షాలు రాష్ట్రంలో రాజకీయ అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి, రాష్ట్రంపై విషం కక్కుతున్నారని విరుచుకుపడ్డారు.

సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం బీసీ కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ వంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టింది వాటిని అడ్డుకోలేక బీ ఆర్ఎస్ , బిజెపి నేతలు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నాడు పీవీ నరసింహారావు ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూసంస్కరణలు చేపట్టగా దానిని అడ్డుకునేందుకు జై ఆంధ్ర ఉద్యమం తెచ్చారని, అదే తరహాలో ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్, బిజెపి రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.

కుల గణన ద్వారా ఎవరి జనాభా ఎంతో గుర్తించి సంక్షేమ ఫలాలు పంచుతాం, సామాజిక పరివర్తన కాంగ్రెస్ సిద్ధాంతం ఇదే నిర్ణయంతో సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం బీ ఆర్ఎస్, బిజెపి నేతల తరం కాదని అన్నారు. సామాజిక పరివర్తన కోసం కుల గణన సర్వే చేసి వదిలి పెట్టలేదని అసెంబ్లీలో తీర్మానం చేసి దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ధర్నా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.

దేశ సంపద పదిమంది క్రోనీ క్యాపిటల్స్ చేతిలో బందీ అయిందని దానిని బద్దలు కొట్టి దేశ ప్రజలకు పంచాలని ఇటీవల గుజరాత్ లో రాహుల్ గాంధీ తీర్మానం చేశారని వివరించారు.

రాహుల్ గాంధీ దార్శనికుడు, అదానీ అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్స్ దేశ సంపదను దోపిడీ చేస్తున్న విషయాన్ని భారత్ జోడోయాత్ర ద్వారా దేశ ప్రజలకు చాటి దిశా నిర్దేశం చేశారని వివరించారు.

సంపద సృష్టించాలి ప్రజలకు పంచాలన్న రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి రాష్ట్ర క్యాబినెట్ మొత్తం పనిచేస్తుందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును



ప్రారంభించి సాగునీరు అందిస్తాం అన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఇదే ఏప్రిల్ 14న మంచిర్యాల కేంద్రంలో తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందని ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించగా స్థానికులు చూపిన ఆదరణను మర్చిపోలేం అన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రతి పాఠశాలను25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం, రాష్ట్రంలో ఒకేసారి 58 పాఠశాలల నిర్మాణానికి 11,600 కోట్లు ఒకేసారి విడుదల చేశాం. దేశ చరిత్రలో ఎక్కడ ఇలాంటి సంఘటన జరగలేదన్నారు.

అటవీ హక్కుల కింద గిరిజనులకు భూములు పంపిణీ చేస్తే గత పాలకులు మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన సంఘటనలు ఉన్నాయి. మేము అడవి బిడ్డల కోసం 12,500 కోట్లతో ఇందిరా గిరి జలవికాసం పథకం చేపడుతున్నామని ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ద్వారా పంపుసెట్ల నిర్వహణ, డ్రిప్పు, స్ప్రింక్లర్లను వినియోగించి గిరిజన రైతుల ద్వారా అవకాడో, వెదురు వంటి పంటలు సాగు చేయిస్తాం అన్నారు.

10 సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ మహిళలను మరిచి పోయింది. మేం అధికారంలోకి రాగానే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని నిర్ణయించాం. ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నము. అందులో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్లు వడ్డీ లేని రుణం కింద అందించాం.

మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు 1000 మెగావాట్ల ఒప్పందం కుదుర్చుకుందామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ క్యాంటీన్లు, వారి నుంచి ఆర్టీసీకి లీజుకు బస్సులు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా మహిళ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

ఉద్యోగాల కోసం యువత కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. వారి ఆశలు నిజం చేసేందుకు ఇప్పటికే 56,000 ఉద్యోగాలు భర్తీ చేసాం, ప్రభుత్వ ఉద్యోగాలు రాని యువత కోసం 9,000 కోట్ల తో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని ప్రారంభించాం. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం కింద శాంక్షన్ లెటర్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని తెలిపారు.

రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద మూడు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసాం అన్నారు.

రాష్ట్రంలోని 3.1 0 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం ఇందుకుగాను ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నాం. ఈ పథకం ద్వారా 43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. సబ్సిడీ కింద రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన 433 కోట్లు ఇప్పటికే చెల్లించిందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు గృహజ్యోతి పథకం కింద ఇప్పటి వరకు 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయని వారి పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు 1,7 75 కోట్ల సబ్సిడీ మొత్తాన్ని చెల్లించిందని తెలిపారు. సోమవారం ఒక్కరోజే మంచిర్యాల నియోజకవర్గంలో సుమారు 1,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు చేసుకున్నాం మంచిర్యాల అభివృద్ధి కి ఇది ఆరంభం మాత్రమే అన్నారు.

# అంబేద్కర్ కాంగ్రెస్‌కు నచ్చడు.. బీజేపీ మెచ్చదు

◆ అంబేద్కర్ మాటే కేసీఆర్ బాట
◆ అందుకే సెక్రటేరియట్‌కు ఆ మహానుభావుడు పేరు
◆ పేదరిక నిర్మూలన కోసమే దళిత బంధు
◆ దళితబంధును రద్దుచేసిన రాక్షస పాలన కాంగ్రెస్‌ది
◆ బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నిజామాబాద్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సమసమాజ స్ఫూర్తి కాంగ్రెస్ పార్టీకి నచ్చదని, అసలు ఆయన రాసిన రాజ్యాంగాన్నే బీజేపీ మెచ్చదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సొనవారం ఆయన మాట్లాడుతూ ఈ రెండు జాతీయ పార్టీల అగ్ర నేతలు ఆధిపత్య దురంహ కారులు అని, బడుగు,బలహీనవర్గాల వారిని సహించలేరని ధ్వజమెత్తారు.

రాజ్యాంగాన్ని తన అవినీతి, అక్రమాలు, అవకాశవాద విధానాలకు అనుగుణంగా కాంగ్రెస్ ఇష్టా రాజ్యంగా సవరణలు చేసి అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిందన్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ ధోరణులు ఉన్నాయని, అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో బీజేపీ ఎజెండాకు అనుగుణంగా మరో రాజ్యాంగాన్ని తెరపైకి తెచ్చే దుష్ట తలంపుతో ఉందని ఆయన మండిపడ్డారు. అంబేద్కర్ స్ఫూర్తికి కట్టుబడి పాలన సాగేలా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ సెక్రటేరియట్ కు ఆయన పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ ను అవమానించేలా రేవంత్ రెడ్డి పెత్తందారీ పాలన సాగుతోందని ఆయన మండిపడ్డారు.



దళిత సోదరులలో పేదరికాన్ని నిర్మూలించడం కోసమే కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేశారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.

కానీ దళితబందును రద్దుచేసిన రాక్షస పాలన నిమ్న జాతులంటే గిట్టని కాంగ్రెస్ దని ఆయన మండిపడ్డారు. అధికారం ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్ అంబేద్కర్ బాట వీడదని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితమవుదామని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

06
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 15, ఏప్రిల్ 2025

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

◆ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం, మహానాడు: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముంబైలోని చైత్యభూమి వద్ద సోమవారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి ఆయన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు గాంచిన అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన, అనగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత రాజ్యాంగంలో ఈయన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈయన దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# ప్రజావాణి విజయవంతం

◆ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మజ్యోతిభా పూలే ప్రజా భవన్లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి.. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్ లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికా రులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్య క్రమాన్ని ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. దీంతో మండలస్థాయిలో, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలు వెంటవెంటనే అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రజావాణి డ్యాష్‌బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, ముఖ్యమంత్రికి లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని అన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయటం వేగవంతమవుతుందని అన్నారు.

అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు.

ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి.. వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.








## కుస్తీ పోటీలకు ఆదరణ తగ్గలేదు

◆ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్: ఆధునిక క్రీడలు ఎన్ని పుట్టుకొచ్చిన కుస్తీ పోటీలు ( రెజ్లింగ్) కు మాత్రం ఆదరణ తగ్గలేదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గత మూడు రోజుల నుండి ఎల్బీ స్టేడియం లో జరుగుతున్న 3 వ మహావీర్ తెలంగాణ కేసరి కుస్తీ పోటీలు రాత్రి ముగిశాయి.

ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లు హాజరై టైటిల్ విన్నర్ మొదటి విజేతగా నిలిచిన హైదరాబాద్ కు చెందిన ముస్తఫా బిన్ అలీ, రెండో విజేతగా నిలిచిన సాయి కిరణ్, కేవల్ యాదవ్ లకు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వేల సంవత్సరాల నుండి ఈ క్రీడ ఉన్నదని చరిత్ర ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో వివిధ కేటగిరీలలో 30 రాష్ట్రాలకు చెందిన 440 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీసీ సంఘం నాయకులు చిన శ్రీశైలం



యాదవ్, యువ నాయకులు నవీన్ యాదవ్, ముఠా జై సింహ, నిర్వాహకులు మెట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆదేశాలు కాదు.. ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారు!

◆ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ దశల వారీగా నిర్మాణాలు
◆ అంబేద్కర్ విగ్రహ స్లాబ్ పనుల్లో శ్రమదానం
◆ అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా...
◆ చింతపర్రు అరుంధతి పేటలోని అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు



పాలకొల్లు, మహానాడు: అంబేద్కర్ స్ఫూర్తితో చింతపర్రు అరుంధతి పేటలో అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్లాబ్ నిర్మాణ పనులను ఆ ప్రాంత ఎస్సీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్లాబ్ సెంట్రింగ్ పనుల్లో మంత్రి రామానాయుడు స్వయంగా పైకి ఎక్కి, చెక్కలు అమర్చి, మేకులు కొట్టే పనిచేశారు.

ఐరన్ కటింగ్ చేసి భుజంపై ఎత్తుకొని పనుల వద్దకు చేర్చారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా సెంట్రింగ్ కార్మికులతో పనిలో మమేకమయ్యారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ రోజే ఆయన నియోజకవర్గంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన్నింటికీ స్లాబులు వేసి నీడ కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు. మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో ఆనందం, సంతృప్తిని ఇస్తుందన్నారు. ఏ పనినైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలను సంవత్సరం పొడవునా ఘనంగా నిర్వహించానన్నారు.

గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరంగా నిర్మిస్తే గత వైసీపీ ఐదేళ్లలో కనీసం రంగులు కూడా వేయకుండా విధ్వంసానికి గురిచేసిందన్నారు. మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నానన్నారు. తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు ఎస్సీ వర్గాలు అండగా నిలిచారని వీరి రుణం తీర్చుకునేలా పని చేస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల ద్వారా నియోజకవర్గ మొత్తం మీద రూ 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు రూపాయలు కూడా ఖర్చు చేయలేదన్నారు.

అంబేద్కర్ భావజాలానికి పీ 4 విధానానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదిగా ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సవరపు వెంకటేశ్వర్లు, మెరుపే కిషోర్, కొండేటి బుద్ధుడు, లక్కవరపు పెద్ద శీను, కొండేటి మురళి, భరతల బాలయ్య, ఉప్పు శ్రీను, తానేటి నాగరాజు, సబ్బితి శ్రీకాంత్, వాసా మల్లికార్జున రావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, కోడి విజయ భాస్కర్, కొండేటి నరేష్, గుమ్మాపు పెద్దిరాజు, చిర్రా రఘుబాబు, పెచ్చెట్టి బాబు, జీవి తదితర పాల్గొన్నారు.

### వాడవాడలా జయంతి వేడుకలు

పాలకొల్లు నియోజకవర్గం లో వాడ వాడలా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్, పూలపల్లి అంబేద్కర్ భవనం, పూలపల్లి సెంటర్, 10, 16 వార్డుల్లో, ఆగరు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కూటమి నాయకులు, ఆయా ప్రాంతాల ఎస్సీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థినులు ఉన్నత స్థాయికి ఎదగాలి

◆ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

మడకశిర, మహానాడు: చదువుకు పేదరికం అడ్డుకాదని, చదువు అనే శక్తివంతమైన ఆయుధంతో భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థినులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మడకశిర శాసన సభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్. రాజు ఆకాం క్షించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్యసాయి జిల్లా, గుడిబండ ఎంజేపీ బీసీ గర్ల్స్ కాలేజీ 100 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నేతలు గుడిబండ ఎంజేపీ బీసీ కాలేజీని సందర్శించి.. 100% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిన గుడిబండ గురుకుల కళాశాల విద్యార్థులను అభినందించారు.

ముందుగా ఇంటర్ బైపీసీలో 982 మార్కులతో ప్రతిభాపాటవాలు చాటుకున్న జి.ఎస్. తాండకు చెందిన విద్యార్థిని కవితా బాయ్‌ని ఎం.ఎస్. రాజు, తిప్పేస్వామి ప్రత్యేకంగా అభినందించారు.

అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 19 మంది విద్యార్థినులను, కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధ్యాపక సిబ్బందిని ఇరువురు నేతలు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడారు. అంటరాని తనాన్ని, అస్పృశ్యతలను, అణిచివేతలను ఎదుర్కొంటూ దేశ, విదేశాల్లో చదువుకుని దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ గొప్పతనాన్ని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పిల్లల విద్యావికాసానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, టీఎన్‌టీయుసీ మడకశిర అధ్యక్షుడు రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు లక్ష్మీ నరసప్ప, భీమ్ రాజు, ఎంపీటీసీ, శశిధర్, షబ్బీర్, నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని తిరోగమనవాది అనడాన్ని ఖండిస్తున్నాం

◆ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్
◆ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉంది
◆ భారత రాజ్యాంగమే సకల సమస్యలకు పరిష్కారం
◆ అంబేద్కర్ అందించిన సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతుంది
◆ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: దేశంలో భారత రాజ్యాంగమే లేకుండా చేయాలని, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుంటూ భారత్ సంవిధాన్ బచావో అంటూ పిలుపు ఇవ్వడంతో పాటు దేశంలో కులగణన సర్వే చేసి జనాభా దామాషా ప్రకారంగా సంపద, వనరులు, రాజకీయ అవకాశాలు పంచాలని సామాజిక న్యాయంకై ఆలోచన చేస్తున్న రాహుల్ గాంధీని తిరోగమన వాది అనడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖండించారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని, రాజ్యాంగమే లేకుండా చేయాలని భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టి, దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులు, ఓటు హక్కుతో పాటు ఇతర హక్కులు పొందుతున్న ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సంవిధాన్ బచావో అని పిలుపు ఇచ్చారన్నారు.

ఈ సంవిధాన్ తో పాటు దేశంలో కుల గణన చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాహుల్ గాంధీ చేస్తున్న ఆలోచన ప్రకారం మొట్ట మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కుల



గణన సర్వే చేయించి, ఆ బిల్లును అసెంబ్లీలో పెట్టి, ఆ బిల్లును పాస్ చేయడానికి గవర్నర్ కు పంపించడమే కాకుండా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేము అందరం ఢిల్లీకి వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇది దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రయత్నం చేసి సామాజిక విప్లవానికి తెలంగాణ ప్రభుత్వం తెరలేపిందన్నారు.

రాష్ట్రంలో కులగణన చేసి 56 శాతం బలహీన వర్గాలు ఉన్నారని లెక్కలతో సహా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. కుల గణన సర్వే ద్వారా వచ్చిన ఆధారంగా ఆస్తులు, వనరులు, సంపద ఎవరి వద్ద ఉన్నాయో అన్న వాస్తవ విషయాలు బయట పెట్టి, సర్వే ప్రకారంగా సంపద పంచే కార్యక్రమం మొదలుపెడితే ఈ దేశంలో తమ ఉనికికే ప్రమాదం అని భావించిన బిజెపి, బిఆర్ఎస్ ఇద్దరు కలిసి ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కోలేక ఆనాడు పీవీ నరసింహారావు దేశంలో భూసంస్కరణలు తీసుకొచ్చి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంగా కుట్రపూరితంగా అడ్డుకోవడానికి జై ఆంధ్ర ఉద్యమాన్ని తీసుకొచ్చి ఆనాటి ప్రభుత్వాన్ని ఎలా ఇబ్బంది పెట్టారో బిజెపి, బీఆర్ఎస్ అదే కుట్రపూరితంగా వ్యవహరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా మిగతా అంశాలను ముందుకు తీసుకువచ్చారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వంపై దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీళ్ళు ఎన్ని కుట్రలు చేసినా 42 శాతం రిజర్వేషన్ సాధించుకోవడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు బహుజనలందరు ఏకమవుతారని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి వీరందరూ అండగా ఉంటారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందని వెల్లడించారు.

తర తరాలుగా ఈ దేశంలో అనగదొక్కబడిన వర్గాల కోసం, వెనుకబడిన వర్గాల కోసం ఆలోచన చేసి సమాజంలో వారిని సమాన స్థాయికి తీసుకురావడానికి ప్రత్యేక హక్కులను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని వివరించారు.


పని చేసే మహిళలకు ప్రసూతి సెలవులు ఉండాలని, ఇతర హక్కులు ఉండాలని, పని చేసే భారతీయ స్త్రీలకు హక్కులు కల్పించిన భారత రాజ్యాంగం గొప్ప రాజ్యాంగమని కొనియాడారు. ఈ దేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగమే సకల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నదని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

◆ నిరుపేదలకు రూ.5.3 లక్షలు పంపిణీ

కె.గంగవరం, మహానాడు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆర్థిక ఇబ్బందుల్లో సతమవుతమవుతున్న వారికి రూ.5.3 లక్షలు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వం చాటు కున్నారు. రామచంద్రపురం నియోజకవర్గం సత్యవాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం తన వ్యక్తిగత నిధులు హెచ్చించి పేదలకు రూ. 5 లక్షల 30 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని



పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేయడంపట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షాన నిలబడి ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్ ను కూటమి పార్టీ నాయకులు, దళిత సంఘాల నేతలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

పేదల పట్ల కనికరం చూపి తన వ్యక్తిగత సహాయాన్ని అందించడం రామచంద్రపురం నియోజవర్గ చరిత్రలో ఇదే ప్రథమమని కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సత్యవాడ, ద్రాక్షారామ, అముజూరు, పే కేరు, రాజబాబు నగర్, ఉండూరు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.




ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. జీవో తొలి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందించిన మంత్రివర్గ ఉపసంఘం.

07
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 ||

# మెడికల్ పరీక్షలలో 'కాపీయింగ్, ఉదారంగా మార్కులు వేయడం ఆగేది ఎప్పుడు?

ది. 13/04/2025న ఆంధ్రజ్యోతి మెయిన్ పేపర్‌లో సిద్ధార్థ లో ' శంకర్ దాదా' లు , ది. 14/04/2025 న ఈనాడు లో పరీక్షల్లో ఉత్తీర్ణతకు అడ్డదారులు అనే శీర్షికలతో విజయవాడ లో ప్రభుత్వ వైద్యకళాశాలలో... యూనివర్సిటీ పరీక్షలలో జరుగుతున్న కాపీయింగ్ గురించి, ఇతర అవకతవకల గురించిన వార్తలు ప్రచురించారు.

నిజానికి ఆ వార్తలలో సమస్య తీవ్రత, దాని విస్తృతి, పరిష్కారాల పై మరింత వివరంగా వ్రాసుంటే బాగుండేది.

1. యూనివర్సిటీ పరీక్షలలో సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ , రికార్డింగ్ అనేవి... పరీక్షా హాల్‌లో ఉన్న యూనివర్సిటీ అబ్జర్వర్ / అధికారి , supervisor ... చూడటానికి మాత్రమే . రికార్డు చేసిన సీసీటీవీ వీడియో ఫుటేజ్ ను తప్పనిసరిగా రివ్యూ చేయాల్సిన పాలసీ అంటూ ఏమీ లేదు.
2. చాలా సార్లు రికార్డు చేసిన సీసీటీవీ ఫుటేజ్ CDలను కళాశాలల సిబ్బంది పాడుచేసి ( గీతలు గీసి ) యూనివర్సిటీ కి పంపుతారు.

సుప్రీంకోర్టు 2018లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో... పరీక్షల్లో రికార్డు చేసిన సీసీటీవీ కెమెరా ఫుటేజ్‌ను తప్పనిసరిగా రివ్యూ చేసి .. ఆ రిపోర్ట్‌ను బహిరంగ పరచాలని (పబ్లిక్ డొమైన్) తీర్పు ఇచ్చింది.

నిజానికి NTR హెల్త్ యూనివర్సిటీ.. పరీక్షలలో ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రం నామమాత్రంగా ... ఒకటి రెండు రికార్డింగ్ లు (CD)లు చూడడం తప్ప, విధిగా ఫుటేజ్ ను రివ్యూ చేసి.... కాపీయింగ్ ను ఉక్కుపాదంతో అణచడం అనేది లేదు. నిజానికి చేయాలన్న ఆలోచన , నిబద్ధత యూనివర్సిటీ కి లేవు.

టెక్నాలజీ లేక కాదు !

కోవిడ్ సమయం లో వైద్యఆరోగ్య శాఖ రాష్ట్రంలోని అన్ని కోవిడ్ ఆసుపత్రుల వార్డులు , ICUలలో CCTVలు అమర్చి 24 గంటలు స్టేట్ లెవెల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేశారు.

అటువంటి యూనివర్సిటీ నిర్వహించే ఫైనల్ పరీక్షలను .. ఆన్లైన్ లైవ్ మానిటరింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయడానికి కంట్రోల్ రూమ్ ను ఎందుకు ఏర్పాటు చేయడం లేదు ?

భవిష్యత్తు వైద్యులకు, ఇతర కోర్సులకు పరీక్షలు నిర్వహించడాన్ని అసలు ప్రాముఖ్యతేలేని, విలువలేని విషయంగా పరిగణిస్తున్నారా ? పరీక్షలలో పారదర్శకత లేకుండా (స్ట్రిక్ట్‌గా జరగకుండా) బాగుపడిన విద్యావ్యవస్థ ప్రపంచ చరిత్రలోనే లేదు. విద్యాప్రమాణాలు మెరుగు పడాలంటే ... ప్రశ్నా పత్రాల స్థాయి , పరీక్షల నిర్వహణ , జవాబు పత్రాల మూల్యాంకనం అనేవి అత్యంత పారదర్శకంగా జరగాలి. ఇవే విద్యాసంస్థల భవిష్యత్తును నిర్దేశిస్తాయి.

అమెరికాలో ప్రైవేట్ యూనివర్సిటీలు అత్యధికమైనా కూడా ... అత్యున్నత ప్రమాణాలు ఉండటానికి ప్రధాన కారణం ... అవకతవకలకు ఆస్కారం లేని అత్యంత పారదర్శకమైన పరీక్షల విధానమే!

### గవర్నర్‌ల మధ్య వ్యత్యాసం

చట్టబద్ధంగా గవర్నర్ అన్ని యూనివర్సిటీలకు ఛాన్సలర్. 2014-19ల మధ్య కేరళకు జస్టిస్ పి . సదాశివం గవర్నర్ కాగా, ఆంధ్రప్రదేశ్ - తెలంగాణలకు నరసింహన్ గవర్నర్ గా ఉండేవారు.

కేరళ లోని యూనివర్సిటీ స్థాయి పరీక్షలలో ... అనగా సాధారణ డిగ్రీ నుండి సాంకేతిక విద్య వరకు పరీక్షల్లో జరుగుతున్న




అవకతవకలు పూర్తిగా నివారించడానికి... పరీక్షాకేంద్రాలలో సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని జస్టిస్ సదాశివం గవర్నర్ హోదాలో ఆదేశించారు.

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గా ఉన్న నరసింహన్ మాత్రం ... పరీక్షల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ఉన్న ఔచిత్యాన్ని ఈ విధంగా వ్యతిరేకించారు.

" మన పిల్లలను భవిష్యత్తు అధికారులుగా ఇలాగేనా తయారు చేసేది. విద్యార్థులు ఏమైనా దొంగలా అని ! " .

వినడానికి ఎంతో ఉదాత్తంగా అనిపించే ఈ మాటలు ... ఇంటెలిజెన్స్ బ్యూరో (IB)లో సుదీర్ఘ అనుభవమున్న నరసింహన్ మాట్లాడటం చాలా వింతగానూ, ఆయన ఉద్దేశ్యాలపై అనుమానాలను కలిగించాయి.

ప్రతీ రోజూ గుడికి వచ్చే భక్తులను తనిఖీ చేస్తారు , అక్కడ కూడా CCTV కెమెరాలు తప్పనిసరిచేశారు. అంటే భక్తుల పై నమ్మకం లేకపోవడం - అగౌరవపరచడం కాదు కదా! నేరాన్ని నివారించ డానికి మరియు నేరం జరిగితే సాక్ష్యంగా కూడా ఉంటుందని గుడిలో CCTV లు ఏర్పాటు చేశారు!

పరీక్షా కేంద్రాలలో సీసీటీవీ కెమెరా లు పెట్టడం విద్యార్థులను అనుమానించడం అయితే... మరి ఇన్విజిలేటర్లు, సెంటర్ సూపర్వైజర్‌లు ఎందుకు ? వాళ్ళను నియమించడం విద్యార్థులకు self restraint, self respect లేదని అనుమానించి, అవమానించడం కాదా !

ఇద్దరు గవర్నర్ల నిర్ణయాల మధ్య వ్యత్యాసం ... కొన్ని వేల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించాయి. ఇది ప్రస్ఫుటంగా తెలియడానికి చిన్న ఉదాహరణ... జాతీయ స్థాయి మెడికల్ ఇనిస్టిట్యూట్‌లలో PG స్థాయిలో తెలుగు విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా తగ్గాయి!

పరీక్షలలో ఉదారంగా మార్కులు వేయడం, అవకతవకల వలన మెడికల్ విద్యార్థుల చదివే తీరే మారిపోయింది. గైడ్‌లు లాంటి పుస్తకాలు చదువుతున్నారు... ఇదేదో C కేటగిరీ విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు అనుకుంటే .. అది పిచ్చి భ్రమ !

ఓపెన్ కేటగిరీ, రిజర్వేషన్, B కేటగిరీ , C కేటగిరి అంటూ తేడా ఏమీ లేదు. చదివే పుస్తకాల సైజు, చదివే సమయం గణనీయంగా తగ్గింది.

పైపెచ్చు స్కూల్, ఇంటర్మీడియట్ స్థాయి నుండి చదువు అంటే పరీక్షలు, వాటికోసం బట్టీ కొట్టడమే .. అని నేర్పి మెడికల్ కాలేజీ లకు పంపుతున్నారు. ఆ పిల్లలకు self directed learning అనేది అసలు అలవాటే లేదు ( అతి కొద్ది మంది మినహాయింపు ) .

పేషెంట్ ను పరిశీలన , పరీక్ష చేయడం ద్వారా వ్యాధిపై అవగాహన పెంచుకొని .. తదుపరి ఆ విషయపరిజ్ఞానాన్ని అప్లై చేయడం అనేది బాగా తగ్గింది. నిజానికి వీటికి కావలసిన బేసిక్ అబ్జర్వేషన్, Logic, comprehension స్కిల్స్ బడిలో(15 సంవత్సరాల లోపు) నేర్పాలి.

కానీ పాఠశాల విద్యావ్యవస్థ విద్యార్థుల మెదడులను మొద్దుబార్చి , కనీసం self reading కూడా అలవాటు చేయకుండా విద్యార్థులను కాలేజీ లకు పంపుతుంది.

### డిమాండ్స్ :

1. ప్రభుత్వం, యూనివర్సిటీ, ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుండి అన్ని పరీక్షలకు CCTV లైవ్ మానిటరింగ్ చేయాలి. రికార్డు చేసిన ఫుటేజ్ ను రివ్యూ చేసి , ఆయా రిపోర్టును పబ్లిక్ డొమైన్ లో ఉంచి ... పరీక్షల నిర్వహణలో అవకతవకలు పూర్తిగా నివారించాలి.
2. నిజానికి వైద్య విద్య పరీక్షలో ఉన్న అతి పెద్ద సమస్య కాపీయింగ్ కాదు.... అది ఉదారంగా మార్కులు వేయడం. దానికి విరుగుడుగా యూనివర్సిటీ చేసిన ప్రయత్నాలు ముగ్గురు చేత వాల్యూ చేయించడం అనేది... MARKS INFLATIONను మరింతగా పెంచింది.

దీనికి నివారించడానికి ముందుగా కావలసింది SSC, ఇంటర్మీడియట్ బోర్డుల తరహాలో principles of valuationను ప్రచురించాలి. ప్రజాస్వామ్యంలో సమస్యలకు విరుగుడు పారదర్శకత. మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలు సోషల్ ఆడిట్ చేయడం ద్వారా marks inflationను పూర్తిగా కట్టడి చేయవచ్చు.

- డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్.

# అంబేడ్కర్ - ఒక అవలోకనం

**ఏప్రల్ 14 అంబేడ్కర్ జయంతి.**

'అంబేడ్కర్‌పై సరైన అవలోకన, అవగాహన ఇంకా రాలేదు' అన్నది క్షేత్రవాస్తవంగానూ ప్రస్ఫుటంగానూ మనదేశంలో కని పిస్తోంది! ఇప్పటికైనా ఆయనపై సరైన అవగాహన రావాలి, కావాలి.

అంబేడ్కర్ మన దేశంలోని చాలామంది రాజకీయ నాయకుల కన్నా ఉన్నతమైనవారు. చదువుకున్నవారు. చదువుకోవడంవల్ల ఆయనలో దేశానికి పనికివచ్చే దార్శనికత ఉండేది. కానీ ఆయన దార్శనికత ఫలించకపోవడం దేశానికి జరిగిన పెనునష్టం. చాలామంది ప్రముఖ నాయకులకన్నా అంబేడ్కర్

మేలైన వ్యక్తిబీ మహాత్ములకన్నా గొప్పవారు. ఈ దేశం కోసం పని చేసినవారు. కొన్ని విలువైన పరిశీలనలు, ఈ దేశానికి అవసరమైన సూచనలు చేసినవారు.

పాకిస్తాన్ విభజన విషయంలో అంబేడ్కర్ తన దార్శనికతతో చెప్పింది ఆచరణలోకి వచ్చి ఉన్నట్టయితే కొన్ని లక్షల హిందూ కుటుంబాలు నాశనం అవకుండా ఉండేవిబీ జనవినాశనం తప్పేది.

కామ్యూనిజమ్, క్రిస్టియనిటి, ఇస్లామ్ విషయమై అంబేడ్కర్ దార్శనికత అమోఘమైంది. విదేశీ మతాలవల్లా, విధ్వంసకర ఇజాలవల్లా మన దేశానికి జరిగిన హాని అంతా, ఇంతా కాదు. ఈ దేశంలో జరిగిన, జరుగుతున్న హిందూ నరమేధం, ఇస్లామ్, క్రైస్తవ మతమార్పిడులవల్ల కలిగిన హాని, విదేశీ మతోన్మాద ధనంతో ఈ దేశంలో జరిగిన జరుగుతున్న రక్తపాతం, విధ్వంసం... వీటిని ఒక చదువు ఉన్న వ్యక్తిగా ఈ గడ్డబిడ్డగా, దేశప్రయోజనాల్ని కోరుకునే భారతీయుడిగా అంబేడ్కర్ ముందే ఊహించి ఇవి జరగకుండా ఉండే మార్గాల్ని తెలియజెప్పారు. కానీ అంబేడ్కర్ పరిశీలనలు, సూచనలకు వ్యతిరేకంగా ఎన్నో దారుణాలు జరిగిపోయాయి. జరుగుతూనే ఉన్నాయి. వాటివల్ల ఈ దేశం బాధపడుతూనే ఉంది. నష్టపోతూనే ఉంది.

అంబేడ్కర్ ఎన్నికల్లో ఓడిపోతే అంబేడ్కర్ విలువను, గొప్పతనాన్ని, అవసరాన్ని గుర్తించి ఈ మట్టి మీద మమకారమున్న హిందూత్వపు శ్యామాప్రసాద్ ముఖర్జీ ఇతరులతో కలిసి పనిచేసి రాజ్యసభకు పంపారు. భారతీయ చింతన అంబేడ్కర్ కు వెన్నుదన్నుగా నిలిచింది అని ఈ సంఘటన తెలియజేస్తోంది.

హిందూత్వం లేదా జాతీయ భావజాలం సాయంతోనే అంబేడ్కర్ నిలబడగలిగారు అనీ, ఇతరులు ఆయన్ను తిరస్కరించారు అనీ కూడా చరిత్ర స్పష్టంగా తెలియజేస్తోంది.

పబ్బం గడుపుకోవడానికి, పెద్ద ఎత్తున లబ్ధి పొందడానికి గత కొన్ని దశాబ్దులుగా కొందరు "అంబేడ్కర్, అంబేడ్కర్" అంటూ అరుస్తున్నారు. వీళ్లు అంబేడ్కర్‌ను తెలుసుకున్నట్టూ, అర్థం చేసుకున్నట్టూ లేదు. 70వ దశకం వరకూ మనదేశంలే అంబేడ్కర్ ప్రసక్తి పెద్దగా లేదు. విదేశీ మిషనరీల డబ్బుతో 70వ దశకంలో అంబేడ్కర్ పేరుతో మన దేశంలో రచ్చ మొదలైందనీ, ఇది దేశాన్ని అస్థిరపరిచేందుకు విదేశీ మతం కుట్ర అనీ ఇవాళ మతిస్థిమితం ఉన్నవాళ్లు, మామూలు పౌరులు అర్థం చేసుకుంటున్నారు.

అంబేడ్కర్ తన జీవితకాలంలో తగిన ప్రజాదరణ పొందారా? లేదు. ఎందుకు పొందలేదు? అయన ఎన్నికల్లో ఓడిపోవడం దేన్ని సూచిస్తోంది? స్వతంత్రం వచ్చాకే కాదు అంతకు ముందు కూడా ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. రాజకీయంగా ఆయన ఎవరితోనూ ఇమడలేదు. అంబేడ్కర్ ఒంటరి పోరాటమే చేశారు. జీవితకాలంలో ఆయనకు తగిన అంగీకారం రాలేదు. ఆయన మనదేశంలో పెద్ద ఎత్తున నిరాదరణకు గురైయ్యారు, బలైయ్యారు.

దేశంలోనే తొలిసారి కులం పార్టీ పెట్టి దారుణంగా విఫలమయ్యారు అంబేడ్కర్. ఆ కులం ఒట్లే ఆయనకు రాలేదు.

ఇవాళ అంబేద్కరిస్టం అని చెప్పుకుంటున్న చాలామంది నిజమైన అంబేద్కరిస్టు కారు అనీ, పబ్బంగడుపుకోవడానికి, పేరు, డబ్బు, ఉనికి సంపాదించుకోవడానికి, సాటి పౌరులపై ద్వేషం వెళ్లగక్కడానికి అలా అంటూ ఉంటారు అనీ, మామూలుగా ఎదగలేని, ఎదగడానికి కావాల్సిన చదువు, ప్రతిభ, బుద్ధి, సంస్కారాలు లేని ఉన్మాదులు అనీ గత కొన్నేళ్లుగా పెద్దశాతం ప్రజలు తెలుసుకుంటున్నారు.

కామ్యూనిజమ్, క్రైస్తవం, ఇస్లామ్ ఈ దేశానికి హానికరమైనవని ఎంతో సాహసంగా, సరిగ్గా ఎప్పుడో చెప్పారు అంబేడ్కర్. ఆయన ఎప్పుడో చెప్పింది ఇవాళ్టికి క్షేత్రవాస్తవంగా జరుగుతున్న కీడు రూపంలో మనకు తెలియవస్తూనే ఉంది కదా?

"మేం అంబేద్కరిస్టం" అని రాద్ధాంతం చేస్తున్న శక్తులు ఈ అంబేడ్కర్ మాటల్ని ఎందుకు తీసుకోలేదు? ఈ విషయమై వాళ్లు అంబేడ్కర్‌ను ఎందుకు అనుసరించరు? అంబేద్కరిస్ట్ లు ఎందుకు అంబేద్కరిస్ట్‌లుగా బతకడం లేదు? ఈ ఒక్క విషయం చాలు "అంబేద్కరిస్టం" అని చెప్పుకుంటున్నవాళ్లు అంబేద్కరిస్టు కాదు అని స్పష్టమవడానికి.

జీవించి ఉన్నప్పుడు నిరాదరణకు గురైన, బలైన అంబేడ్కర్ పేరుతో గత కొన్నేళ్లుగా మనదేశంలో రాద్ధాంతం జరుగుతోంది. ఈ రాద్ధాంతంవల్ల దేశానికి, ఈ దేశంలోని సగటు మనిషికి ఏ ప్రయోజనమూ కలగడంలేదు. ఏ కొందరో పెద్ద ఎత్తున లబ్ధి పొందుతూ ఉండబట్టే అంబేడ్కర్ పేరుతో ఈ రాద్ధాంతం జరుగుతోందేమో? లేకపోతే కొందరి అజ్ఞానం, ఉన్మాదం కారణాలేమో? సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పేరుతో రచ్చ జరుగుతూ ఉండడం సమాజానికి క్షేమకరం కాదు.

అంబేడ్కర్ పై సమగ్రమైన అవలోకన చేసి సరైన అవగాహనకు వస్తే మన సమాజానికి పెనుకీడు తప్పిపోతుంది.

ఎన్నికల్లో ఓడిపోయిన అంబేడ్కర్ రాజ్యసభ సభ్యుడయ్యారు. దానికి కారణం హిందూత్వ భావాల భారతీయ శ్యామాప్రసాద్ ముఖర్జీ కూడా పనిచేశారు. దీన్ని బట్టి సంఘ్ భావజాలాన్ని అంబేడ్కర్ ఒప్పుకున్నారని తీసుకోవచ్చా? లేదా అంబేడ్కర్ కూడా అవకాశవాద రాజకీయాలు చేశారా?

గాంధీ, నెహ్రూలను వ్యతిరేకించిన వ్యక్తి అంబేడ్కర్. ఆ వాస్తవాన్ని ఇవాళ్టి అంబేద్కరిస్టు ఎందుకు దాస్తున్నారు?

అంబేడ్కర్ భార్య ఒక బ్రాహ్మణ వనిత. ఆయన పేరులోని అంబేడ్కర్ అన్నదే బ్రాహ్మణ్యం పేరు. అంటే అంబేడ్కర్ బ్రాహ్మణ్యాన్ని అందుకున్నారా? అంబేడ్కర్‌ను రాజ్యసభకు పంపిన శ్యామాప్రసాద్ ముఖర్జీ కూడా బ్రాహ్మణ వ్యక్తే. 'బ్రాహ్మణులవల్ల లబ్ధి పొందిన అంబేడ్కర్' అన్నది చారిత్రిక వాస్తవం కాదా?

అస్పృశ్య అని అనబడుతున్న జాతిలో పుట్టిన వ్యక్తికి అంబేడ్కర్ అన్న బ్రాహ్మణవ్యక్తి విద్యాబుద్ధులు నేర్పించి అంబేడ్కర్ గా రూపొందించాడు. బ్రాహ్మణ వ్యక్తులు తప్పితే ఇతరులెవరూ అంబేడ్కర్‌కు ఎందుకు చేయూతనివ్వలేదు? అంటే ఇతరుల్లో మనుషులు లేరా? మరెవరికీ అంబేడ్కర్ గొప్పతనం తెలియరాలేదా?

నిమ్న అనబడుతున్న కులంలో ఒకడై పుట్టిన అంబేడ్కర్ ఆ కులం వ్యక్తుల ప్రగతి కోసం ఏమైనా చేశారా? ఒక బ్రాహ్మణ వ్యక్తివల్ల ఆంబేడ్కరైన ఆయన మరో అంబేడ్కర్‌ను రూపొందించగలిగారా? బ్రాహ్మణ వనితను భార్యగా చేసుకుని ఆ బ్రాహ్మణ కులాన్ని వ్యతిరేకిస్తూ ఆయన బతికారా?

ఇస్లామ్, క్రిస్టిఅనిటి, కమ్యూనిజమ్ వీటిని అంబేడ్కర్ నిరసించారు. అంటే అవి ఈ దేశానికి అపాయకరమైనవనే కదా? ఇవాళ అంబేద్కరిస్టులుక్రిస్టిఅన్లుగానూ, ముస్లీమ్ లుగానూ, కమ్యూనిస్టుగానూ ఉండడమూ, వాటిని నిరసించకపోవడమూ అంబేడ్కర్కు



ద్రోహం చెయ్యడం కాదా? పబ్బం గడుపుకోవాలనుకునే కొందరు అసాంఘీకశక్తులకు ఇవాళ అంబేడ్కర్ ఆలంబన అయిపోయారా? అంబేడ్కర్ పేరు మీద మనదేశంలో ఇవాళ జరుగుతున్నదేమిటి?

అంబేడ్కర్ బౌద్ధాన్ని స్వీకరించారు. బౌద్ధంలో నవయానం లేదా నవీనయానం తనది అని ఆయన ప్రకటించారు. బౌద్ధం ప్రకారం ఈ నవయానం ఇంకో వందేళ్ల తరువాత కానీ రాదు. అంటే భవిష్యత్తులో రానున్న ఆ నవయానాన్ని గతంలోనే అంబేడ్కర్ తీసుకున్నారు! ఇదెలా సాధ్యం? అంటే అంబేడ్కర్ ఇంకేదో బౌద్ధాన్ని తీసుకున్నారా? ఇక్కడ అంబేడ్కర్ ఒక అసత్యాన్ని అనుసరించినట్టు తెలియడం లేదా? కాకుంటే ఆయనకు సరైన తెలివిడి లేదు అని మనం అనుకోవచ్చా?

ఇదీ కాకపోతే అంబేడ్కర్ తన అస్తిత్వం కోసం తప్పు చేసేశారనుకోవాలా? బౌద్ధ మతం తీసుకున్నా తన బ్రాహ్మణ్యం పేరును మార్చుకోలేదు అంబేడ్కర్. మతం మారితే పేరు మారుతుంది. మతం మారాక కూడా తన పేరును మార్చుకోకుండా అంబేడ్కర్ ఇస్తున్న సందేశం ఏమిటి? అసలు మతం మారడం అన్నదే మతవాదం అవదా?

అంబేడ్కర్ తీసుకున్న బౌద్దంలో ఆయనకు అనుయాయులు ఎందుకు లేరు? బౌద్ధం విషయంలోనే కాదు, ఇస్లామ్, క్రిస్టఅనిటి, కమ్యూనిజమ్ పరంగానూ అంబేడ్కర్ కు అనుయాయులు లేరు.

అంబేడ్కర్‌కు అనుయాయులు ఎందుకు లేరు?

అంబేడ్కర్ పేరుతో గత కొన్నేళ్లుగా మనదేశంలో అలజడి రేగుతోంది. అది దేశానికి హాని చేస్తోంది.

కులోన్మాదులకు, అసాంఘీకశక్తులకు, ఉన్మాదులకు అతీతంగా మనం అంబేడ్కర్ పై అవలోకన, ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉంది. అంబేడ్కర్ పై సరైన అవగాహనకు రావాల్సిన అవసరం ఉంది. అది దేశానికి, సగటు మనిషికి మేలు చేస్తుంది.

- రోచిష్మాన్
9444012279



# అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన అంబేడ్కర్

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** సమాజంలో అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన గొప్ప వ్యక్తి, దురహంకారంపై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. తొలుత స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి నేతలు, ఎస్సీ సెల్ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరావతి రోడ్డులోని వేలాంగిణి నగర్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వేళాంగిణి నగర్ వద్ద పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి యువత ముందుకు తీసుకొని వెళ్ళాలని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సింహాద్రి కనకాచారి, దర్శనపు యాకోబు, మానుకొండ శివ ప్రసాద్, దాసరి రమణ, జ్యోతి, లామ్ వర్ధన్ రావు, రాజీవ్ ఆనంద్, కిరణ్, సుధీర్, జి. కోటేశ్వరరావు, నిరీక్షణ రావు, మార్క్, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్, కసుకుర్తి హనుమంతురావు, సుఖవాసి శ్రీనివాస్, మానం శ్రీనివాస్, వడ్లమూడి వెంకటేశ్వర రావు, లామ్ నవమి, చంద్రగిరి బాబు, కొల్లి అనిల్, అప్పారావు, షేక్ నాగూర్, ఉప్పతల సాంబ, లంకా ఉదయ్, చిన్న మస్తాన్ వలి, కోరంగి శ్రీను, మర్రిపాటి శ్రీను, సభాపతి విజయ లక్ష్మి, కరీమూన్, చింతకాయల రామరావు, కన్నసాని బాజీ, రాళ్లబండి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల సహాయంతో అంబేద్కర్‌ని ఓడించేందుకు నెహ్రూ కుట్ర

- నెహ్రూ కాలం నుంచే కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ రాజకీయం
- అంబేద్కర్‌ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే.
- రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్

**హైదరాబాద్:** అంబేద్కర్ పట్ల ఉన్న భక్తి, గౌరవంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఆశయాలను, ఆలోచనలను ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అమలు చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు.

అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీతో పాటు అప్పటి ప్రధాని నెహ్రూ అడుగడుగునా అనేకసార్లు అవమానపర్చారు.అంబేద్కర్ పట్ల మోదీ అత్యంత గౌరవంతో పాలనను కొనసాగిస్తున్నారు. ఆర్థిక రంగంలో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్.న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ ప్రథమ కేంద్ర



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ రోటరీ కాలనీలో బండారు వైష్ణవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎంపీ డా.లక్ష్మణ్ పాల్గొన్నారు.

మంత్రివర్గంలో తన ప్రతిభను చాటినా, నెహ్రూ ఆయనను రాజీనామా చేసేలా ఒత్తిడి తెచ్చారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370కు వ్యతిరేకంగా అంబేద్కర్ గళమెత్తారు. అది దేశ విభజనకు దారితీస్తుందని హెచ్చరించారు.జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా బాబాసాహెబ్ స్పష్టమైన వ్యతిరేకతను కాంగ్రెస్ పట్టించుకోలేదు. నెహ్రూ కాలం నుంచే కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ రాజకీయాలను అనుసరించింది. హిందూ సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు హిందూ కోడ్ బిల్ రూపొందించినా, కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకుంది.

ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ హక్కులు కల్పించినా, బీసీల కోసం జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సూచించినా, నెహ్రూ పట్టించుకోలేదు. అంబేద్కర్ కేబినెట్ నుంచి రాజీనామా చేయడానికి కారణం కాంగ్రెస్ నేతల అవమానమే.1952లో పార్లమెంటు ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించేందుకు నెహ్రూ కమ్యూనిస్టుల సహాయంతో కుట్ర చేశారు. 1954లో కూడా అంబేద్కర్ కి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించారు.

రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని మొసలికన్నీరు కారుస్తున్నారు. అంబేద్కర్‌ను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్‌దే. బీసీల కోసం నియమించిన కాకా కలేల్కర్ కమిషన్ నివేదికను నెహ్రూ పరిశీలించకుండా పక్కనపెట్టారు. ఇందిరాగాంధీ హయాంలో మండల్ కమిషన్ నివేదికను కూడా పట్టించుకోలేదు. వీపీ సింగ్ మండల్ కమిషన్‌ను అమలు చేయగా, రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా రిజర్వేషన్లను అడ్డుకున్నారు. కులాల పేరుతో రిజర్వేషన్లు వద్దని వారించారు.

నెహ్రూ, రాజీవ్, రాహుల్ గాంధీ వరుసగా బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ కల్పించిన హక్కుల్ని కాలరాస్తూ వచ్చారు. కులాల ఆధారంగా రిజర్వేషన్లు వద్దని అప్పట్లో ప్రధాని నెహ్రూ గారు ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు. అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకుండా, ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ అవార్డు ఇచ్చిన ఘోరమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ప్రస్తుతం రాహుల్ గాంధీ గారు బీసీల పట్ల మొసలికన్నీరు కారుస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 ||

## జీవీఎంసీ మంచినీటి ట్యాంకులో పిల్లలు జలక్రీడ!

**విశాఖపట్నం, మహానాడు:** జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా కొందరు పిల్లలు నగరానికి సరఫరా అయ్యే భారీ మంచినీటి ట్యాంకులోకి దిగి ఈత కొడుతున్నారు. అసలే వేసవి శెలవులు, ఆపై భానుడి ప్రతాపం... కట్టుదిట్టమైన రక్షణలో ఉండాల్సిన మంచినీటి ట్యాంకుల వద్ద పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది. దీంతో అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఈ ట్యాంకుల్లో స్కూలు పిల్లలు దిగి ఈత సరదా తీర్చుకుంటున్నారు. ఈ సంఘటన విశాఖ 65వ డివిజన్ లోని కూర్మనపాళెం మంచినీటి వాటర్ ట్యాంక్ వద్ద చోటుచేసుకుంది.





# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

◆ **మంత్రి లోకేష్ పిలుపు**

**అమరావతి, మహానాడు:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు.





### బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో....

విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, వారధి కన్వీనర్ కిలారు దిలీప్ ,రాష్ట్ర కార్యదర్శి ఎలిసెల కిషోర్, రవికుమార్, ప్రకాష్, కాళేశ్వరరావు, వామ రాజు సత్య మూర్తి వెంకట సుబ్బయ్య, తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించేలా బీజేపీ మొదటి నుంచి కృషి చేస్తోందని... అనేక సందర్భాలలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంబేద్కర్ ను అవమానించారు. 1952, 1954 ఎన్నికలలో అంబేద్కర్ పై పోటీకు నిలబెట్టి... కుట్రతో ఓడించారని ఆరోపించారు. అంబేద్కర్ చనిపోతే... ఆరు అడుగుల స్థలం కూడా నాడు కేటాయించలేదు. నెహ్రూ కుటుంబం నుంచి ఇందిరా, రాజీవ్ గాంధీ చనిపోతే మాత్రం పది, ఇరవై ఎకరాలను కేటాయించారని దుయ్యబట్టారు.

### రాష్ట్ర అసెంబ్లీ భవనంలో....

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్య దేవర ప్రసన్న కుమార్ నివాళులు అర్పించారు.

### దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమె ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. పలువురు నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కేంద్ర కార్యాలయంలో భారత జాతి గర్వించే మహనీయుడి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రాంతాలకు, కులాలకు, మాతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై నడిచేలా రాజ్యంగాన్ని రూపొందించిన గొప్పవ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ మాట్లాడుతూ చరిత్రలో కొంతమందిని మాత్రమే ప్రజలు గుర్తుంచుకుంటారు. 134 సంవత్సరాలు అయినా వాడ వాడలా, గ్రామ గ్రామాన ప్రతి మనిషి స్మరించుకుంటున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, దేశాలకు అతీతంగా అందరి మనసులను చూరగొన్న గొప్ప నాయకుడు అంబేద్కర్. ఆయన మార్గం మానవాళికి అనుసరణీయమన్నారు. ప్రభుత్వ సలహాదారు ఎంఏషరీఫ్ మాట్లాడుతూ భారత రత్న.. జాతి గర్వించే మహనీయుడు, చరిత్ర పుటల్లో నిలిచిపోయే







మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్.. ఆయన జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉంది. సమసమాజం కోసం.. దళిత, అనగారిన వర్గాల అభ్యున్నతికోసం కృషి చేసిన దళిత బాంధవుడు అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ భారతదేశానికి శ్రీరామ రక్ష వంటి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అటువంటి వ్యక్తి మన దేశంలో పుట్టడం మనందరం చేసుకున్న అదృష్టం. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని టీటీపీ అనుసరిస్తూ.. అసమానతలను రూపుమాపుతూ.. సమసమాజ స్థాపనకు కృషి చేస్తుందన్నారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ నేడు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్నారంటే.. నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే సాధ్యం అయ్యింది. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమాన అవకాశాలను కల్పిస్తూ దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అంబేద్కర్ కలలు కన్నారని తెలిపారు. టీడీపీ నాయకురాలు వందనా దేవి మాట్లాడుతూ కొంత మంది కుల మాతాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రెచ్చిపోకుండా.. అందరూ అంబేద్కర్ ఆశయ సాధనకోసం.. అంబేద్కర్ కల్పించిన స్వేచ్ఛకోసం పాటుబడాలి. సమాజం కోసం ఉపయోగపడేలా బ్రతకాలి. ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుందని తెలిపారు. అధికార ప్రతినిధి పాతర్ల రామేష్ మాట్లడుతూ గత ఐదేళ్లు ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారు. ప్రజా నాయకుడు చంద్రబాబు అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ.. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారు. రాష్ట్రం సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న చంద్రన్నకు ప్రజలు అండగా ఉండి.. మన భవిష్యత్ ను మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేవతోటి నాగరాజు మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి మనిషి సమాన హక్కుతో బతకాలని అంబేద్కర్ కోరుకున్నారు. కాని గత ప్రభుత్వంలో ప్రజల స్వేచ్ఛను హరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు. దళితులపై దాడులు చేశారు. వీటి ఫలితమే మొన్నటి ఎన్నికలు.. మొదటి నుండి దళితులను గౌరవిస్తూ.. వారికి అండగా ఉన్న పార్టీ టీడీపీ. ముఖ్యమంత్రి





చంద్రబాబు, నారా లోకేష్ లు దళితులకు అండగా ఉంటూ.. వారి సంక్షేమానికి పత్రి నిత్యం కృషి చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఏపీ రమణ, బ్రాహ్మణ సాధికారసమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, స్టేట్ క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, వల్లూరి కిరణ్, రిసెప్షన్ సభ్యులు పర్చూరి కృష్ణ, షేక్ హాజీ హషన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### పెదకూరపాడులో....

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శనీయమన్నారు.



### వినుకొండలో...

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాలరాసిందని, వాటిని పునరుద్ధరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అంబేద్కర్ ఆదర్శాలను ఆచరణలో పాటించడమే ఆయనకు నిజమైన నివాళి అని, అందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి,బిజెపి నాయకుల లెనిన్, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు,ఆయుబుఖాన్,పివి సురేష్ బాబు, కొమ్ము తోటి పౌల్, దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, పత్తి పూర్ణ, రెడ్డి నగేష్, నందు నరసింహారావు, బర్మా, ఆచారి, అమెజాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం చీఫ్ విప్ కార్యాలయంలో కూటమి నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి నివాళులర్పించారు.

### సత్తెనపల్లిలో...

సత్తెనపల్లి తాలూకా సెంటర్, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో జరిగిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అనంతరం పలువుర నాయకులు ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుంటూరులో...

ఇక్కడి లాడ్జి సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్ర ప్రసాద్, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనంద బాబు, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, చిట్టీబాబు, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




# తిరుమలేశుని సేవలో అన్నా లేజినోవా కొణిదల

◆ **కుమారుడు మార్క్ శంకర్ పేరిట నిత్యాన్నదానానికి రూ. 17 లక్షల విరాళం**

**తిరుపతి, మహానాడు:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లేజినోవా కొణిదల దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోని ప్రవేశించి శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అన్నా లేజినోవాకి వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద హారతులు ఇచ్చారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.





### స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన అన్నా లేజినోవా

స్వామి వారి దర్శనానంతరం ఉదయం 10 గంటల సమయంలో అన్నా లేజినోవా కొణిదల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట రూ. 17 లక్షలు విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

# అగ్ని సురక్షిత భారతదేశానికి పాటుపడాలి

- **ఈ ఏడాదిలో అగ్ని ప్రమాదాల నుండి రూ. 935.26 కోట్ల ఆస్తి నష్టాన్ని నివారించాం**
- **త్వరలో అందుబాటులోకి మరో 111 అగ్నిమాపక వాహనాలు**
- **ఏడాది కాలంలో 892 రెస్క్యూ కాల్స్, 14223 అగ్నిమాపక కాల్స్ కు హాజరై 1055 మంది ప్రాణాలను రక్షించాం**
- **బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో 74 వేల ఇళ్లు, 325 కిలోమీటర్ల రోడ్లను శుభ్రం చేశాం**
- **అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ మురళీమోహన్,**

**విజయవాడ, మహానాడు:** విపత్తు ఉపశమనం, సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తతో ఉంటుందని డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో అగ్నిమాపక సేవా వారోత్సవాల ప్రారంభ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా విధి నిర్వహణలో అమరుడైన బీహార్‌కు చెందిన ఎస్. హెచ్. రవికాంత్ మండల్ కు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అగ్నిమాపక సేవా వారోత్సవాలను మురళీమోహన్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ అగ్ని సురక్షిత భారతదేశానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన విషయమై సమాచారం అందిన క్షణాల్లోనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆస్తి నష్ట నివారణకు, ప్రాణ నష్ట నివారణకు దళం శాయాశక్తులా కృషి చేస్తోందని తెలిపారు. అలాగే అగ్నికీలలు సమీప ప్రాంతాలకు వ్యాపించకుండ సమర్థవంతంగా అడ్డుకుని పెద్దమొత్తంలో నష్టం జరగకుండ నివారించగలుగుతున్నామన్నారు. విపత్తు, ప్రమాదాల సమయంలో కాకుండా ప్రజల్లో అవగాహన పెంచేందుకు వారోత్సవాలను సద్వినియోగం చేసుకుంటామని, పాఠశాలలు, కాలేజీలు, అపార్ట్‌మెంట్లు, వైద్యశాలలు ఇలా ప్రజల వద్దకు తీసుకువెళ్లి వెళ్లి వారికి అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారు. అగ్రిమాపక సేవా వారోత్సవాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తారని మురళీమోహన్ తెలిపారు. 1944, ఏప్రిల్ 14న పోర్ట్ స్ట్రైకింగ్ అనే షిప్ బాంబే పోర్ట్ లో బ్లాస్ట్ అయిందని, దానిలో ఎంతో మంది సిబ్బంది, ప్రయాణికులు గాయపడ్డారని వివరించారు. ఆ





సంఘటన దృష్టిలో పెట్టు కొని 1956 నుండి దేశంలో అగ్నిమాపక వారోత్స వాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్నిప్రమా దాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయని, ప్రజలు కూడా వేసవిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఏడాది కాలంలో 892 రెస్క్యూ కాల్స్, 14223 అగ్నిమాపక కాల్స్‌కు హాజరై 1055 మంది ప్రాణాలను రక్షించామని, అలాగే అగ్ని ప్రమాదాల నుండి రూ. 935.26 కోట్ల ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. గతేడాది విజయవాడ పట్టణంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో మట్టి, బురదతో పేరుకుపోయిన 74వేల ఇళ్లు, 325 కిలోమీటర్ల రోడ్లను శుభ్రం చేశామని, 55 మీటర్లు, 90 మీటర్ల కన్నా ఎత్తులో ఉండే బిల్డింగ్ ల్లో జరిగే ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అవసరమైన మూడు ల్యాడర్ వాహనాలు సమకూర్చుకున్నామన్నారు. రాష్ట్రంలో మరో 111 అగ్నిమాపక వాహనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 253 కోట్లు విడుదల అయ్యాయన్నారు. ఆ నిధులతో సిబ్బందికి కావలసిన అధునాతనమైన పరికరాల కోనుగోలుకు వినియోగించనున్నామన్నారు.

ఈ ఏడాది ఆఖరునాటికి అధునాతన పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో శాలరీ అకౌంట్ కలిగియున్న వారు ప్రమాదవ శాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కొల్పోతే రూ. కోటి నష్ట పరిహారం అందిస్తున్నామని, విధి నిర్వహణలో కాకుండా ఇతర కారణాలతో మృతిచెందిన వారికి రూ. 15లక్షలు అందిస్తున్నామని వివరించారు. అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక



భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని మురళీమోహన్ తెలిపారు. రెండోరోజు అనగా 15న ముఖ్యమైన ప్రజా ప్రదేశాలలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, మురికివాడల్లో ప్రదర్శనలు నిర్వహిస్తా మన్నారు. ఈ నెల 16న ఎల్ పి జీ భద్రత, నిర్లక్ష్యం, అగ్నిప్రమాదాలు, విద్యుత్ భద్రత మొదలైన వాటిని హైలెట్ చేయడానికి అన్ని నివాస అపార్ట్ మెంట్ లలో అగ్ని నిరోధక తనిఖీలు లేదా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న విద్యాసంస్థలులో అగ్నినిరోధక ఉపన్యాసం, అగ్నిమాపక కసరత్తుల నిర్వహణ చేపట్టను న్నామన్నారు. ఈ నెల 18న పరిశ్రమలు, పెట్రోల్ పంపులు, ఎల్ పి జీ నిల్వ గోడౌన్లు, ఆయిల్ ఇన్ స్టాలేషన్ లలో అగ్నినివారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 19న ఆసుపత్రులలో అగ్ని భద్రతా తనిఖీలు, ప్రథమ చికిత్స అగ్నిమాపక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఇక ఈ నెల 20న సొసైటీలలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు. అనంతరం అగ్నిమాపక శాఖ వాహనాల ర్యాలీని మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఎస్‌లు టి. ఉదయ్ కుమార్, జి.శ్రీనివాస్, ఆర్.జ్ఞానసుందరం, డిఎఫ్ ఓ ఏవీ శంకర్రావ్, ఏడీఎఫ్ ఓ కె. వినయ్, ఎస్.ఎఫ్.ఓ లు ఫైర్ మెన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 15, ఏప్రిల్ 2025 ‖

# అంబేద్కర్ స్మృతులను చెరిపేసేందుకు కూటమి కుట్ర!

- **వైసీపీ నేతల ఆరోపణ**

**విజయవాడ, మహానాడు:** గొప్ప సంకల్పంతో వైయస్ జగన్ ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనంను నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్వరాజ్ మైదానంలో ఉన్న 125 అడుగుల కాంస్య



విగ్రహం వద్ద వైయస్సార్సీపీ నేతలు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రుహుల్లా, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తదితరులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు ఆరాధ్యుడైన మహనీయుడి స్మృతులను చెరిపేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. స్మృతివనంను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

రాజకీయంగానూ చేయూతనందించిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ నడిబొడ్డున రూ. 450 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆలోచన విధానం భావితరాలకు ఉపయోగపడాలనే సందేశానికి సమాజానికి పంపారు.

గడిచిన ఐదేళ్లు వైయస్ జగన్ సర్కార్ అంబేద్కర్‌ను గౌరవించి ఆయన ఆశయాలను అమలు చేస్తే , కూటమి ప్రభుత్వం మాత్రం ఇప్పుడు అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తోంది. ఆయన జ్ఞాపకాలను కనుమరుగు చేసే ప్రయత్నం ప్రారంభించింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే ఆలోచనే చంద్రబాబుకు రాలేదు. గత ప్రభుత్వం నిర్మించిన స్మృతివనం నిర్వహణను క్రమంగా నిర్లక్ష్యం చేస్తోంది.

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ విగ్రహాన్ని అమరావతిలో నిర్మిస్తానని చెప్పి పట్టించుకోకుండా చంద్రబాబు మోసం చేస్తే, వైయస్ జగన్ సీఎం అయ్యాక విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ కోపంతో వైయస్ జగన్ ఏర్పాటు చేసిన ఈ స్మృతివనం పరిరక్షణపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పది నెలలుగా ఇక్కడ లిఫ్టులు, వాటర్ ఫౌంటెయిన్ పనిచేయడం లేదన్నారు. వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి వంటిది.

వెనుకబడిన వర్గాలు కూడా ఉన్నతంగా పురోగమిస్తున్నాయంటే దానికి కారణం అంబేద్కర్ మాత్రమే. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కూడా గడిచిన తన ఐదేళ్ల పాలనలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెనుకబడిన దళిత వర్గాలను అక్రమ కేసులతో వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా కూటమి పాలన

- **డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి, మహానాడు:**

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం



ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాలరాసిందని, వాటిని పునరుద్ధరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం దర్శిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, నిరుపేద కుటుంబంలో జన్మించినా అంటరానితనం, అసమానతలను అధిగమించి భారతరత్నంగా ఎదిగారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ లు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, చిన్నా, వాసు, మహిళలు శోభరణి, నాగమణి, అనుష, క్లస్టర్ లు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

తాళ్లూరు మండలం, గంగవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోమపుల్లయ్య పార్క్ వద్ద సోమపుల్లయ్య సన్స్ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గ్రామం బాగుంటే మనం బాగుంటాం. మన పెద్దలు బాగుంటే మనం బాగుంటాం అంటూ గ్రామాల రుణం తీర్చుకునేందుకు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదరికం ఉండకూడదన్న లక్ష్యంతో గ్రామాలు పట్టణాల అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యతను వెలిగి తీయాలని పి - 4 అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో జన్మభూమి రుణం తీర్చుకునేందుకు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.





# రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదు

- **నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం**
- **చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం**
- **అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్లతో సేకరిస్తాం**
- **రైతుకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు**
- **రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**రాయనపాడు, మహానాడు:**

రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. మంత్రి.. కలెక్టర్ లక్ష్మీశ, శాసన సభ్యుడు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిం దన్నారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేస్తున్నామని, ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిం చినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్టు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు.

ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్టు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ.400 కోట్ల బకాయిలను కూడా చెల్లించామని మంత్రి గుర్తుచేశారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.

### రైతుకు కూటమి అండ: ఎమ్మెల్యే వసంత

రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ గోవులపై నిరంతర పర్యవేక్షణ

- **గోవులను తల్లిలా భావించి దాణా, సమయానుకూలంగా సపర్యలు**
- **గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదు**
- **విజిలెన్స్ నివేదికలో కాలం చెల్లిన మందులు, పురుగులు పడ్డ దాణా ఇచ్చినట్లు రికార్డులలో నమోదు**
- **గతంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి**
- **గతంలో అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో కల్తీ నెయ్యి వాడినట్లు నివేదికలు చెబుతున్నాయి**
- **టీటీడీ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆరోపణలు నిరాధారమైనవి**
- **గోవుల సహజ మరణాలు రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదు**
- **మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు గోశాలలో అక్రమాలు**
- **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నాం**
- **విలేఖర్ల సమావేశంలో టీటీడీ ఈవో శ్యామలరావు.**



**తిరుపతి, మహానాడు:**

టీటీడీ గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఈవో జె.శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టీటీడీ పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టీటీడీ గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోందన్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు, పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని ఈవో తెలిపారు.

చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టీటీడీ విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని, తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు.

దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు.

వంద ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈవో తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో (మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు తిరుపతిలోని ఎస్వీ డెయిరీ ఫామ్‌లో) టీటీడీ విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు, గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

గోవులు ప్రతి నెల సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.

కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టీటీడీ గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టీటీడీని, ఇపుడు దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు.

గత జూన్ నుండి టీటీడీలో అన్నప్రసాదం, శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు, వసతి, దళారులను కట్టడిచేయడం, టీటీడీ ఐటీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టీటీడీ ఐటీ విభాగంలో అనర్హుని ఐటీ జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ.5 కోట్ల విలువైన కల్తీ సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ.25 కోట్ల వరకు దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజెస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్డ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాం రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు.

ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టుబడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్, ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్, తదితరులు హాజరయ్యారు.

# లేనిది ఉన్నట్టు నమ్మించడం 'బాబు'కే సొంతం!

- **ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శ**

**విజయవాడ, మహానాడు:** ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. అందులో అద్భుత ప్రపంచం కడతాడట.

అరచేతిలో వైకుంఠం చూపించడం, ఏఐ పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్టు నమ్మించడం ఒక్క బాబుకే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ అగ్గువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్పా మరోటి కాదని ఆమె విమర్శించారు. ఆమె ఇంకా ఏమన్నారంటే... కూటమి ప్రభుత్వానికి భూదోపిడిపై పెట్టే శ్రద్ధ.. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబుని కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డు మా ఉద్దేశ్యం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా ఖాళీ భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్ తలదన్నే ఆకాశ హర్మ్యాలు




ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా.. ఒక రూపం అంటూ తీసుకురాకుండా..చిత్రాలతో విచిత్రాలు చేస్తూ.. ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే .. మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా?

ఫేజ్ 1లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు? చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ప్రజాభిప్రాయానికి గిగ్, ప్లాట్ ఫాం వర్కర్ల భద్రత బిల్లు!

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్, మహానాడు:** గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. తయారు చేసిన ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్స్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025 ||


## అంబేద్కర్ చూపిన మార్గం అనుసరణీయం

◆ గాదె వెంకటేశ్వరరావు




**గుంటూరు, మహానాడు:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు మాత్రమే నాయకుడు కాదని, అన్ని జాతులు ఆయనకు రుణపడి ఉన్నాయని జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా లాడ్జి సెంటర్లో ఉన్న గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, గాదె ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం గర్వంగా చెప్పుకునే ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో, భారత రాజ్యాంగం రూపకల్పనలో, అందరికీ ఓటు హక్కు కల్పనలో ఆయన పాత్ర అమోఘం, అనిర్వచనీయమన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాధ్, జిల్ కార్యదర్శి మేకల రామయ్య, కార్పొరేటర్ యర్రి ధనలక్ష్మి, పలు డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల కోసం పోరాడిన ధీశాలి అంబేద్కర్

**నందిగామ, మహానాడు:** కాకాని నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు ముక్కపాటి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ నేతలు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని పేర్కొన్నారు.

## అంబేద్కర్‌ని ఓడించిన నీచమైన మనస్తత్వం కాంగ్రెస్ పార్టీది

- **భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్బంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లార్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
- **బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ట్యాంక్ బాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీలో స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీగా చేరుకొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**

**హైదరాబాద్:** బిజెపి జాతీయ నాయకత్వం పిలుపు మేరకు ఏప్రిల్ 14 నుండి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపర్చి, నివాళులు అర్పించడం జరిగింది. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో మనకు లభించిన హక్కుల వెనుక అంబేద్కర్ మేధస్సు, త్యాగం,




దూరదృష్టి ఉంది. ఆయనను నిత్యం స్మరించుకోవాలి. ప్రజాస్వామ్య ఫలాలను అనుభవిస్తున్నామంటే అంబేద్కర్ వల్లే. నిత్యం ఆయనను స్మరించుకోవాలి.

కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగాన్ని కాలరాసి ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి)ని విధించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించింది. లక్షలాది మంది ప్రజాస్వామ్య ప్రేమికులను, ఉద్యమకారులను, పత్రికా విలేకరులను, రాజకీయ నాయకులను జైలులో పెట్టింది. రాజ్యాంగ స్ఫూర్తితో దేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని పునరుద్ధరించుకునేలా జనతా పార్టీ రూపంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా అంబేద్కర్ కలలను సాకారం చేసేలా పాలన అందిస్తున్నారు. సామాజిక న్యాయం కోసం మనమంతా నిరంతరం అంకితభావంతో పనిచేయాలి. ప్రజలందరికీ గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చి, పౌరులందరికీ సమాన హక్కులను అందించి, కోట్లాది మంది హృదయాల్లో అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా మనమంతా పనిచేస్తున్నాం.

75 సంవత్సరాల భారత రాజ్యాంగం కాంగ్రెస్ పార్టీ కారణంగా, నెహ్రూ కుటుంబ పాలనలో అనేక రకాల ఒడిదుడుకులు ఎదుర్కొంది. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, తూట్లు పొడవాలని కుట్ర చేసిన కాంగ్రెస్ పార్టీ తీరుపై అందరూ చర్చించాల్సిన అవసరం ఉంది. బాబాసాహెబ్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానపర్చింది. ఆనాడు న్యాయశాఖ మంత్రిగా ఉన్న అంబేద్కర్ గారిని.. రాజీనామా చేసేలా అనేక రకాలుగా అవమానించింది.

పార్లమెంటు ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించిన నీచమైన మనస్తత్వం కాంగ్రెస్ పార్టీది. దేశానికి విశేష సేవలందించిన ప్రముఖులు మరణించినప్పుడు వారి అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించే సంప్రదాయం ఉంది. అయితే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మరణించినప్పుడు ఆ గౌరవం కల్పించకుండా, ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీ నుంచి ముంబైకి పంపించడం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌పై చూపిన నిర్లక్ష్యాన్ని, అవమాన దృక్పథాన్ని సూచిస్తుంది. అంబేద్కర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించి, ఆయన చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టకపోవడం కాంగ్రెస్ తీరుని స్పష్టం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీకి రిజర్వేషన్ల పట్ల ఎప్పటినుంచో విముఖతే. నాటి ప్రధాని నెహ్రూ స్వయంగా కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాసి, రిజర్వేషన్లను అమలు చేయవద్దని సూచించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అంబేద్కర్ కలలు నెరవేర్చేలా గత 11 సంవత్సరాలుగా దేశంలో బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తిని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లేలా బిజెపి కృషిచేస్తోంది. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పని చేయడమే మా ధ్యేయం. కాంగ్రెస్ పార్టీకి బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే కోపం కాబట్టే పార్లమెంటులో ఆయన చిత్రపటాన్ని పెట్టలేదు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాజ్ పేయి నేతృత్వంలో పార్లమెంటు సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుమ్మలపల్లి కళా క్షేత్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్. పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశా.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం!

◆ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**ధవలేశ్వరం,మహానాడు:** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని, కోట్లాది రూపాయలతో అనేక ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. హుకుంపేట రామకృష్ణ నగర్ లో సోమవారం 1కోటి 37లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జ్ పనులను, ధవలేశ్వరం సాయిబాబా ఆలయం వద్ద 3కోట్ల 80 లక్షల రూపాయలతో మురుగునీరు సంపు, పంపు హౌస్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అభివృద్ధి కుంటుపడిపోయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని తెలిపారు. త్వరలో ఎస్.టి.పి ప్లాంట్ పూర్తి అవుతుందని మురుగునీరు కాకుండా శుద్ధి చేసిన నీటిని ఈ కాలువ ద్వారా ధవలేశ్వరం వద్ద పంపు చేసి గోదావరిలోకి వదులుతారన్నారు.



ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్చేటి ప్రసాద్, మార్ని వాసుదేవ్, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, పండూరి అప్పారావు, తలారి మూర్తి, ఆళ్ల ఆనందరావు, డి.ఈ కే.విరూపాక్ష, జె.ఇ కే.శ్రీధర్, షేక్ మదర్సా అలీ, ఎం.పీ.డీ.వో డి.శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ గాలి సుబ్బరాజు, వేలమాటి రామకృష్ణ, ఒంటెద్దు స్వామి, అల్లూరి నరసింహారావు, గుర్రాల వెంకట్రావు, మండ బిందు, మట్ట శ్రీను, బొప్పన శ్రీను, వల్లేపల్లి ప్రసాద్ బాబు, నీలి కోటేశ్వరరావు, పల్లా రామస్వామి, సావాడ శ్రీనివాస్ రెడ్డి, పుక్కల రాజు పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

◆ ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట, మహానాడు:** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయులని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను మండపేట లో టీడీపీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించాయి.



ఆయా కార్యక్రమాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు వర ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 7, 8 వార్డులలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు, కరాచి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, 11వ వార్డు న్యూ కాలనీలోను, పదో వార్డు హరిజనపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ, ప్రకాష్ లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, మండపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందుర్తి రామలక్ష్మి ప్రధీప్, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, 7వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్, 10వ వార్డు కౌన్సిలర్ శిరంగి జ్యోతి ఈశ్వరరావు, 11వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి అప్పన్నబాబు, పిట్టా రామన్న, జనిపల్లి సురేష్, కొల్లాటి ప్రసాద్, గనిపల్లి శేఖర్, పిట్టా శేఖర్, కొల్లాటి సుబ్రహ్మణ్యం, పాలపర్తి శ్రీనివాసు, పల్లి రవి, పిట్టా అర్జున్, నూకతట్టు కిషోర్, రావాడి నాని, కుండా రాంబాబు, కొమరపు సాయిప్రసాద్, ఎల్లే నవీన్ కుమార్, దండంగి ప్రసాద్, కొవ్వాడ సురేష్ కుమార్, జక్కల నరేంద్ర, ఎస్.అనిల్, వేమవరపు రమణ, కప్పల అమరేంద్ర, ఎన్.మురళి, స్టార్ ప్లెక్స్ నాని, పిట్టా రాజుబాబు, సాధనాల చక్రపాణి, బడుగు ప్రసాద్, ధూళి జయరాజు, వల్లూరి ఇందిరా దొరకయ్య, చాపల వీరబాబు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు, బొమ్ము గంగాధర్, మచ్చా నాగు, కాళ్ళకూరి శ్రీనివాస్, తీగిరెడ్డి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి కూటమి కట్టుబడి ఉంది

◆ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** రాష్ట్రంలో సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు అన్నారు. పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ



యువత కోసం తమ శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పల్నాడు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహిం చారు. జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్‌కు సన్నద్ధమయ్యే దళిత, బీసీలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌ను ఈ సందర్భంగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత విద్యార్థుల్ని ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడాలి మనసారా కోరుకుంటున్నా అని తెలిపారు. ముందుగా జిల్లాలో, తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాం. ప్రతిభ ఉన్న వారి అవకాశాలకు పేదరిక అడ్డు కావొద్దని లక్ష్యంతో శివ శక్తి ఫౌండేషన్ తరపున ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామ ని అన్నారు.

సీఎం చంద్రబాబు దళితుల, బీసీల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వారి మేలు కోసం విద్యనే సరైన సాధనంగా గుర్తించి, గురుకుల పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. అంబేద్కర్‌కు గుర్తుగా రూ. 100కోట్లు, రాజధానిలో 20 ఎకరాల భూమి కేటాయించి స్మృతివనం ఏర్పాటు చర్యలు తీసుకున్నారన్నారు. కానీ చంద్రబాబు మొదలు పెట్టిన ఆ పనులను గత వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు పక్కన పెట్టేసిందని, అంబేద్కర్ విదేశీవిద్య పేరు కూడా మార్చి జగన్ పేరు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, టీటీడీ పాలకమండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జీవీ ఆంజనేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

## అంబేద్కర్‌ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ

◆ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ

**గుంటూరు, మహానాడు:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా



గుంటూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా లాడ్జి సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ముఖ్య అతిథులుగా జయప్రకాష్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు రాష్ట్ర కార్యాలయ ఇన్‌ఛార్జి మకుటం శివ విచ్చేశారు ఈ సందర్భంగా వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి రాజ్యాంగ పరిషత్తులో స్థానం కల్పించకుండా నిలువరించడానికి నెహ్రూ అనేక ప్రయత్నాలు చేశారని విమర్శించారు. అదేవిధంగా వారికి భారత రత్న ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అవమానించిందన్నారు. సమసమాజ స్థాపనకు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాబా సాహెబ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, బజరంగ్ రామకృష్ణ, వెలగలేటి గంగాధర్, మోతే శేషగిరిరావు, వక్కలగడ్డ తిరుమలరావు, మలిశెట్టి పవన్, పెద్దింటి కృష్ణ చైతన్య, అశోక్ నాగసాయి, బూసి స్టాలిన్ బాబు, రాయపూడి ఏసోబు, రమాదేవి, చేగు నాగేశ్వరావు, మనోహర్ పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు నేటికీ అనుసరణీయాలు

◆ ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

**విజయవాడ, మహానాడు:** స్థానిక ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ (ఏపీఈఎంసీఎల్) కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ

అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ప్రతి ఒక్కరు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని, సమాజంలో న్యాయం, సమానత్వం, స్వాభిమానాన్ని నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, సామాజిక కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ జీవితం, సిద్ధాంతాలను స్మరించుకున్నారు.

## ఇండియాలో 'టాప్-10 క్లీనెస్ట్ సిటీస్-2025'

**ఢిల్లీ:** భారత దేశంలో 'టాప్-10 క్లీనెస్ట్ సిటీస్-2025'లో కింది నగరాలు ఎంపికయ్యాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్, సూరత్(గుజరాత్), నవీ ముంబై(మహారాష్ట్ర), విశాఖ



పట్నం (ఆంధ్రప్రదేశ్), విజయవాడ(ఆంధ్రప్రదేశ్), భోపాల్ (మధ్యప్రదేశ్), తిరుపతి(ఆంధ్రప్రదేశ్), మైసూర్(కర్ణాటక), న్యూ ఢిల్లీ, అంబికాపూర్(ఛత్తీస్ గడ్) ఉన్నాయి.

## వీరాంజనేయ స్వామికి ఎమ్మెల్యే కన్నా విశేష పూజలు

**సత్తెనపల్లి, మహానాడు:** శరభయ్య గ్రౌండ్స్ లో బాబీ క్రికెట్ లీగ్ వారు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బహుమతులు ప్రదానం



చేశారు. అలాగే, ముప్పాళ్ల మండలం మాదలఅడ్డరోడ్డు, ముప్పాళ్ల గ్రామం బస్ స్టాండ్ ఆవరణలో శ్రీ కన్నా రంగయ్యగారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను, దమ్మాలపాడు అడ్డరోడ్డు వద్ద హోమ్ గార్డ్ సుభాని ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ముప్పాళ్ళ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని, విశేష పూజలు చేశారు.



జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య తో కలిసి మాదిపాడు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**కేంద్ర హోంమంత్రి అమిత్ షాని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి. ఈ సందర్భంగా ఒంగోలు మండలం గుండాయపాలెంలోని బకింగ్ హామ్ కెనాల్ పై 17 కోట్ల రూపాయలతో రోడ్డు మరియు బ్రిడ్జి , ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని ముఖ్యంగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం లో పశ్చిమ ప్రాంతం బాగా వెనబడి ఉందని, కనుక ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించాలని కోరారు.**



జనం గుండె చప్పుడు

# మహానాడు

11

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 15, ఏప్రిల్ 2025






# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం

మొదటి పేజీ తరువాయి..

ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు.

భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత పాలకులు కక్షపూరితంగా అమరావతిని నాశనం చేశారని, ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదుద్దుతామని సీఎం చంద్రబాబు అన్నారు. తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

### భారత ప్రజాస్వామ్యానికి దశ- దిశ చూపిన అంబేద్కర్

1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. సామాజిక న్యాయం, మౌలికహక్కులు, సమానత్వం గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగం ఒక పేపరో, పుస్తకం కాదు... పవిత్రమైన గ్రంథం. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్. ఆయన ఏ ఒక్కరి వ్యక్తో, ఓ వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివాడు.

### దళితుల సంక్షేమం టీడీపీతోనే

పార్టీ ఆవిర్భావం నుంచి దళితుల సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తోంది. 2002లో ముందగుడు కార్యక్రమం పెట్టాం. స్టడీ సెంటర్లు పెట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలను చదవించాం. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా పేద విద్యార్థులను చదివిస్తాం. ఈ పథకాన్ని మరింత మెరుగుపరుస్తాం. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 15 లక్షలు, బీసీ, ఈబీసీ, కాపు, మైనారిటీ విద్యార్థులకు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేశాం. సుమారు 7 వేల మందిని చదవించాం. ఇందుకోసం



రూ. 467 కోట్లు వెచ్చించాం. 2014-2019 మధ్య 619 మంది ఎస్సీ విద్యార్థులకు, 55 మంది ఎస్టీ విద్యార్థులను చదివించాం.

ఇందుకోసం రూ. 50 కోట్లు వ్యయం చేశాం. గత ప్రభుత్వం కేవలం 430 మందినే చదివించింది. దీన్నిబట్టి పేదలపై వారికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ ప్లాన్ తెచ్చాం. ఎస్సీ రైతుల కోసం రూ. 1,300 కోట్లు, హార్టికల్చర్ రంగంలోని ఎస్సీల కోసం రూ. 130 కోట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ. 1,253 కోట్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ. 1,200 కోట్లు, జలజీవన్ మిషన్ కింద రూ. 478 కోట్లు ఖర్చు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ.1,331 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం.

మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ. యూనిట్ కు 2.09 పైసలు ఇస్తాం. దీనివల్ల మీ ఆదాయం పెరుగుతుంది. నెలకు మీరు 100 యూనిట్లు ఇస్తే రూ. 210 రూపాయిలు మీ అకౌంట్ లో పడతాయి. ఏడాదికి రూ.2500 నుంచి 3000 వేల వరకూ అదనపు ఆదాయం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తాం. ఇందుకోసం రూ. 780 కోట్లు ఇందుకు ఖర్చవుతుంది.

ఏ సమాజం పురోగతి అయినా ఆ సమాజంలోని బలహీన వర్గాల పురోగతిపై ఆధారపడుతుందని అంబేద్కర్ అన్నారు. ఒక ప్రముఖ వ్యక్తికి గొప్ప వ్యక్తికి వ్యత్యాసం ఏమంటే గొప్పవ్యక్తి సమాజసేవకుడిగా ఉండేందుకు సిద్ధపడతాడు. గొప్ప వ్యక్తి కావాలంటే పేదలకు అండగా నిలబడి వారిని పైకి తేవాలి. అప్పుడు మీరు గొప్ప వ్యక్తులవుతారు. నేను ఇచ్చిన మాట ప్రకారం పేదలకు అండగా నిలబడతాను. పేదలే దేవుళు



సమాజమే దేవాలయం అని చెప్పిన ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మంచి స్థానాల్లో ఉన్నారు. 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ నిలుస్తుంది.

### ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి

గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. ఎడారి, స్మశానం అని ఎగతాళి చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిపై విష ప్రచారం చేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్‌ఆర్‌ఎమ్, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం.

### కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ

నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నేను ఎప్పుడూ చూడని రాజకీయం ఆ ఐదేళ్లలో చూశాను. నాలాంటి వారు కూడా బయటకు రాలేని పరిస్థితి. కష్టాలన్నీ పోయాయి. మన పాలనలో స్వర్ణయుగం రానుంది.

గత పాలనలో ప్రజలను సభలకు బలవంతంగా తీసుకొచ్చేవారు. ప్రజలు పారిపోతుంటే చుట్టూ కందకాలు తవ్వారు. పాలకులు హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లు కూల్చేవారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో జనసేన, బీజేపీతో కలిసి కూటమిగా ఎన్నికలకు వెళ్లాం. అద్వితీయమైన గెలుపును ప్రజలు అందించారు. 10 నెలల్లో ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. చరిత్రలో మునుపెన్నడూ లేని



విధంగా సూపర్ సిక్స్ ద్వారా పేదలకు అండగా నిలబడ్డాం. దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఓ వైపు సంక్షేమం -అభివృద్ధి, మరోవైపు సుపరిపాలన... ఇదే ఎన్డీఏ ప్రభుత్వ విధానమని గర్వంగా చెబుతున్నాను.

### కుల వివక్షపై పోరాడాం

పార్టీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై తెలుగుదేశం యుద్ధం చేసింది. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. మొదటిసారిగా దళితుణ్ణి లోక్ సభ స్పీకర్‌ని చేసిన ఘనత తెలుగుదేశానిదే.

ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్‌గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించారు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్‌కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ గారి ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్. నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది.

### అర్హులందరికీ సంక్షేమం



ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణం, సొంతింటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒకప్పుడు రోడ్లు సరిగా ఉండేవి కావు. టెలిఫోన్ సౌకర్యం సరిగా లేదు. ఒకప్పుడు చదువుకోవాలంటే స్కూళ్లు లేవు, ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యంలో అన్నీ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ లైసెన్స్ వస్తేనే ఇండస్ట్రీ పెట్టాలి. ఇప్పుడు తెలివి ఉంటే చాలు ఇండస్ట్రీ పెట్టొచ్చు. ఆదాయంతో పాటు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. దీన్ని అరికట్టాలి.

### విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు.

### కొలివి రత్నలత, నెట్‌వర్క్ ఇంజనీర్, ఆస్ట్రేలియా

ముందుగా అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబు గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింది. సార్ ... మీరు చేసిన సాయం జీవితంలో మర్చిపోలేను. యువతకు మీరు ఆదర్శం.

### రత్నలత, తండ్రి

నా బిడ్డ ఉన్నతికి కారణమైన సీఎం చంద్రబాబు గారికి జీవితాంతం రుణపడి ఉంటానంటూ రత్నలత తండ్రి భావోద్వేగానికి లోనయ్యారు. చంద్రబాబు చేసిన సాయం ఎప్పటికీ మర్చిపోమని కంటనీరు పెట్టారు.

### చంద్రబాబు, ఏపీ సీఎం

మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజనీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి.

### అనిల్, ఇంజనీర్, కెనడా

మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబు గారే కారణమని గర్వంగా చెబుతున్నాను.

### చంద్రబాబు, ఏపీ సీఎం

మేము రూ.10 లక్షలు సాయం చేస్తే ఇప్పుడు అనిల్ రూ. 60 లక్షలు సంపాదిస్తున్నాడు. భవిష్యత్‌లో రూ. కోటి సంపాదించాలని కోరుకుంటున్నాను. చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరిన వారిని చూస్తే గర్వంగా అనిపిస్తుంది. అనిల్, రత్నలత లాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలి. బాగా చదువుకుంటే జీవితంలో మంచిగా స్థిరపడొచ్చు. ఇష్టపడి చదువుకుంటే కష్టం కూడా ఇష్టం అవుతుంది. అప్పుడు మీ లక్ష్యం తేలిగ్గా చేరుకోవచ్చు. అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. కర్మభూమిలో పనిచేయండి.

జన్మభూమిని మర్చిపోవద్దు అని సీఎం చెప్పారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు

---

## పీ4 గురించి తెలియని వాళ్లే
# ఏదో మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి..

మంచి పనులకు నలుగురిని ఒప్పించడం, పేద ప్రజలకు దారి చూపించడం ఒక చరిత్ర సృష్టించడమే.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

### అసమానతలు రూపుమాపడం నా జీవితాశయం

2004 ముందు జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామాల అభివృద్ధి కోసం తీసుకొచ్చాను. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు, దాసరి నారాయణరావు జన్మభూమి పిలుస్తోందని ఒక పాట కూడా రాశారు. జన్మభూమి పిలుపునందుకుని ఎంతోమంది ఎన్ఆర్ఐలు గ్రామాలకు వచ్చి స్కూల్ బిల్డింగుల నిర్మాణాలు చేపట్టారు. పేదరికం తగ్గించి, ఆర్థిక అసమానతలు లేకుండా చేయాలని నా జీవిత ఆశయంగా పెట్టుకున్నా. ఈ సంకల్పాన్ని సాధించి తీరుతా. నా ఆలోచన ముందు అర్థంకాదు... అర్థం చేసుకుంటే భవిష్యత్ బంగారమవుతుంది. 2004, 2019లో టీడీపీ గెలిచి ఉంటే మనం ఎక్కడికో వెళ్లేవాళ్లం... కానీ నాడు ప్రజలు పొరపాటు చేశారు. అవతలి వ్యక్తులు చేసే కుట్రలు, కుతంత్రాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. లేదంటే సమాజానికి నష్టం జరుగుతుంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన లబ్ధిదారులు మాట్లాడుతూ...సరిగల నీలిమ: నా భర్త చనిపోవడంతో ప్రస్తుతం పుట్టింట్లోనే ఉంటున్నాను. సొంత ఇల్లు లేదు, స్థలం లేదు. మా నాన్న విద్యుత్ పని చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నారు. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. నెలకు రూ.8 వేలకు కిరాణా షాపులో పని చేస్తున్నాను. పదవ తరగతి వరకు చదువుకున్నాను.

### సీఎం : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి నీలిమ కుమారుడు చెవిని బాగు చేయిస్తాం.

గొడవర్తి స్వప్న: నాకు ఇద్దరు పిల్లలున్నారు. నాకు మా మామయ్య కట్టించిన ఇంట్లోనే నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నేను డిగ్రీ వరకూ చదువుకున్నాను. మాకు ఆస్తులు, పొలాలేమీ లేవు. నాకు ఉద్యోగం ఇవ్వాలని కోరుకుంటున్నాను. నా భర్త సెంట్రింగ్ వర్క్ చేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే పని ఉంటోంది. నా భర్తకు సెంట్రింగ్ సామాగ్రిని సమకూర్చాలని కోరుతున్నా.

ప్రజావేదిక సభలో మార్గదర్శులు మాట్లాడుతూ...

**ముప్పనేని కళ్యాణ్, PI డేటా సెంటర్ అధినేత:** 20 ఏళ్లు అమెరికాలో పని చేసి స్థిరపడ్డాను. భారతదేశానికి వచ్చి ఏదో ఒకటి చేయాలనుకున్న సమయంలో చంద్రబాబు గారిని 2014 అక్టోబర్‌లో కలిశాను. డేటా సెంటర్ పెడతానని చెప్తే ప్రోత్సహించారు. ప్రపంచంలోనే మంచి డేటా సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మా కంపెనీలో ఉద్యోగాలు చేశాక మంచి కంపెనీలకు వెళ్లి పెద్ద జీతాలు తీసుకుంటున్నారు. సీఎం చంద్రబాబు గారు తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో లక్షల మంది మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వీరంతా పీ4లో పాలుపంచుకోవాలి. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు పీ4 ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. పీ4 కేస్ స్టడీగా మిగులుతుంది. పొన్నెకల్లు గ్రామంలో 100 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. స్వప్నను మా సంస్థలోకి తీసుకుని నైపుణ్యం పెంచి క్లౌడ్ ఇంజినీర్ చేసే బాధ్యత నేను తీసుకుంటాను.

**సూర్యప్రకాశ్ రావు, శ్రీలతా పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ అధినేత:** మీ స్ఫూర్తితో స్పిన్నింగ్ మిల్ పరిశ్రమను స్థాపించాం. మీ ప్రభుత్వంలో పరిశ్రమలకు సబ్సిడీలు రావడంతో అభివృద్ధి చేసుకున్నాం. ప్రస్తుతం ఐదు వందల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. టీటీడీ, ఇస్కాన్, పలు సేవా సంస్థలకు విరాళాలు అందిస్తున్నాం. సరిగల నీలిమకు ఉద్యోగం ఇస్తాం. ట్రైనింగ్ ఇచ్చి ఇల్లు, భోజనం వసతి కల్పించి మంచి జీతం ఇస్తాం. ఆమె ఇద్దరి పిల్లల చదవు బాధ్యతను తీసుకుని ప్రయోజకులు అయ్యే దాకా చూసుకుంటాం. పొన్నెకల్లులో 50 పేద కుటుంబాలు పైకి తీసుకొచ్చేలా చొరవ తీసుకుంటాం.

**ప్రసాద్, కెకె స్పింటెక్స్:** సీఎం చంద్రబాబు స్ఫూర్తి చూస్తే మాలాంటి వారికి ఆనందంగా ఉంది. సీఎం పిలుపునిచ్చిన పీ4 కార్యక్రమంలో భాగంగా నైపుణ్యం పెంచి 10 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**రాజేష్, సుదర్శిని ఐ హాస్పిటల్:** పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మార్గదర్శులు ఇచ్చిన చేయూతను అందిపుచ్చుకుని పైకి రావాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేసేందుకు మేం ముందుకు వస్తాం. మా డాక్టర్స్ అందరం గుంటూరు బ్రాంచ్ తరపున 50

---

# ప్రజలు, కార్యకర్తల ఆమోదంతోనే సీట్లు, పదవులు

- నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- పథకాల అమల్లో వివక్ష ఉండకూడదు... అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు
- తప్పుచేసిన వారిని తప్పకుండా శిక్షిస్తాం... కార్యకర్తలెవరూ తొందరపడవద్దు
- తాడికొండ నియోజకవర్గ కార్యకర్తల సమీక్షా సమావేశంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు


**తాడికొండ/పొన్నెకల్లు:** ప్రజలు, కార్యకర్తల ఆమోదం ఉంటేనే ఏ నాయకుడికైనా సీట్లు, పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. రానున్న కాలంలో అధికారాన్ని నిలబెట్టేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటే పార్టీలో విశిష్ట గుర్తింపు ఉంటుందని సూచించారు. కార్యకర్తలకు దూరంగా ఉండే ఎలాంటి నాయకుడినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

### వైసీపీ ఫేక్ పార్టీ

వైసీపీ ఓ ఫేక్ పార్టీ. వివేకానందరెడ్డిని హత్య చేసి నాపైకి నెట్టారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వంపై బురదజల్లారు. చల్లిన బురద కడుక్కోమంటే కుదరదు.. తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తాం. సొంత పేపర్, ఛానల్ ఉందికదా అని ఏదిపడితే అది రాస్తాం, ప్రసారం చేస్తాం అంటే చూస్తూ ఊరుకోం. బూతు రాజకీయాలకు స్వస్తి చెప్పడానికి శ్రీకారం చుట్టాం. తప్పుచేసిన వారిని తప్పకుండా శిక్షిస్తాం. కార్యకర్తలెవరూ తొందరపడవద్దు. లిక్కర్, ఇసుక విధానంలో పారదర్శకంగా ఉండాల్సిందే. ఇందులో ఎలాంటి మొహమాటం ఉండదు. కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతం విషయంలో రాజీపడొద్దు' అని సూచించారు.

### సుస్థిర ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి

తాడికొండ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. కార్యకర్తలను చూస్తే నాకు జోష్ వస్తుంది. టీడీపీని ఓడించే శక్తి ఎవరికీ లేదని నియోజకవర్గ కార్యకర్తలు రుజువు చేశారు. సుదీర్ఘకాలం ప్రభుత్వం కొనసాగితే మనం చేపట్టే పనులు నిరాటంకంగా ముందుకెళ్లి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. గుజరాత్ రాష్ట్రంలో బీజేపీ 5 సార్లు వరుసగా గెలిచింది. మనం కూడా ఆ స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలి. 2019లో గెలిచి ఉంటే రాజధాని పూర్తయ్యేది. ప్రభుత్వం నిలకడగా ఉండకపోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిని ప్రజలు నష్టపోయారు. నేను కార్యకర్తలకు దగ్గరగా ఉంటా. మీ ప్రాంతాల్లో మీతోనే పనిచేయిస్తా. నేను తీసుకునే



ప్రతి నిర్ణయం రాష్ట్రాన్ని నిలబెట్టడం, ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండడం కోసమే.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### కార్యకర్తలకు అండగా నిలబడడం మన బాధ్యత

టీడీపీ కార్యకర్తలు 2019-24 మధ్య ప్రాణాలను పణంగా పెట్టి నిలబడ్డారు. వాళ్ల అంకితభావాన్ని మనం గౌరవించాలి. వారి కుటుంబాలకు అండగా నిలవాలి. వైసీపీ కార్యకర్తలు, నాయకులు మన కార్యకర్తల మెడపై కత్తిపెట్టి జై జగన్ అనాలని కోరినా... జై చంద్రబాబు అని ప్రాణాలిచ్చారే తప్ప ఎక్కడా తలవంచని ధైర్యం కార్యకర్తలది. మొన్నటి వరకు తాడికొండ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. కానీ నేడు తాడికొండ నియోజకవర్గం వేరొక స్థాయిలో నిలబడుతుంది.

45 రోజుల్లో 1.05కోట్ల సభ్యత్వాలు చేసి రికార్డు సృష్టించాం. బూత్, యూనిట్, క్లస్టర్ అనే మెకానిజాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తల పనితీరును పర్యవేక్షిస్తున్నాం. గతంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలన్నింటినీ పరిశీలించి కార్యకర్తలకు ర్యాంకులు ఇచ్చాం. పార్టీ నాయకులు, కార్యకర్తలు నైపుణ్యం పెంచుకోవాలి. పార్టీలో మహిళలను మరింత గౌరవించడంతో పాటు కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం పెంచాలి.

ప్రజల ఆమోదమే ఒక నాయకుడు పోటీ చేయాలా? లేదా? అనేదానికి ప్రామాణికం. కెఎస్ఎస్(కుటుంబ సాధికార సారధి), బూత్, క్లస్టర్, యూనిట్ విభాగాల్లో మహిళలు, మగవారికి సమాన అవకాశాలు ఇస్తున్నాం. టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నుముక.

### కష్టపడేవారికే పదవులు

సమర్థవంతమైన నాయకత్వం ఉంటే నియోజకవర్గంలో పార్టీకి తిరుగు ఉండదు. నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి. కుప్పంలో కూడా నేను ఉండే బూత్‌లో 20 కుటుంబాలు ఓట్లు వేసేలా చూడాల్సిన బాధ్యతను నేను తీసుకుంటున్నా. ఎమ్మెల్యేలు, నాయకులు కూడా ఇదే తీరును అమలు చేయాలి. ఏ నాయకుడైనా తమ సొంత బూత్ స్థాయిలో పనిచేయాలి... అప్పుడే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుస్తుంది. నాయకులను కార్యకర్తలు ప్రజలు ఒప్పుకోకపోతే నా దగ్గరకు రానిచ్చే పరిస్థితి కూడా ఉండదు.

పథకాల అమలులో వివక్ష ఉండదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తాం. ప్రమాదంలో చనిపోయిన కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల బీమా ఇచ్చే ఏకైక పార్టీ మన మనదే. 43ఏళ్లుగా ఎత్తిన జెండాను దించకుండా నిలబడుతున్న కార్యకర్తలను అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లడం కుటుంబ పెద్దగా నా బాధ్యత. రాజధానిలో తెలుగుదేశం జెండా శాశ్వతంగా ఎగరాలి. వచ్చే నెల నుంచే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాలు అమలు చేస్తాం.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144